# కర్నూలు । నంద్యాల వార్త

13 జనవరి 2023 | శుక్రవారం | పేజీలు 4


## వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం.. నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

**కర్నూలు, జనవరి,12, ప్రభాతవార్త :** వివేకానందుని జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం అని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ యువజన దినోత్సవం మరియు స్వామీ వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్‌రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 12 వ తేదీన స్వామి వివేకానంద జయంతిని జరుపుకుంటామని అందులో భాగంగానే ఈరోజు కూడ జరుపుకుంటున్నామని, ఇదే రోజున వివేకానందునికి యువతతో లోతైన అనుబంధం ఉన్నందున కేంద్ర ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు వివేకానంద ఎన్నో విజయ రహస్యాలను అందరితోనూ పంచుకున్నారని అన్నారు. స్వామి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకుంటారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉన్న దేశం మనదే అని దేశాభివృద్ధిలో యువత పాత్ర చాలా



కీలకమని, వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి యువత పాటుపడాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. యువత అందరూ స్వామి వివేకానందుని మార్గంలో పయనించి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సిఈఓ పివి.రమణ, సిపిఓ అప్పలకొండ, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, డి ఆర్ డిఎ పిడి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోగుట్టు వ్యభిచారం..!

నియోజకవర్గంలో అక్రమ మద్యం, గుట్కా,మట్కా, పేకముక్కలతో అసాంఘిక శక్తులు ఏరులైపారిస్తూ నింధితులు నిఘానేత్రాల కళ్లుగప్పి సులభంగా డబ్బు సంపాదనే ధ్యేయంగా వక్రమార్గాన్ని ఎంచుకుని మూడుపువ్వులు.. ఆరు కాయలుగా.. చలామణి అవుతుంటూ..?కొంతమంది మరొక్క అడుగు ముందుకేసి కొన్ని నెలలుగా పక్కప్రాంతం నుండి,రాష్ట్రాల నుండి యువతులను దించి యువకులను ఎరవేసుకుంటూ రోజుకు వేలకువేలు సంపాదిస్తూ మూడు కాయలు.. ఆరుపు వ్వులుగా లోలోపల గూడుపుఠానాలు జరుపుకుంటున్నారని నియోజకవర్గంలో కోడై కూస్తుందనడంలో అతిశయోక్తి లేకపోలేదు.

**ఆదోని, పభాతవార్త :**



పట్టణ నడిబొడ్డులో నుండి ఊరి చివర వరకు సందుల్లో సుందరాంగులను,యువకులకు ఎరవేసి వక్రమార్గమే ధ్యేయంగా రోజుకు రోజు సోషల్‌మాధ్యమాల ద్వారా పరిచయాలు ఉన్న యువకులకు కొత్తకొత్త సుందరాంగిలను ఉసిగొల్పుతూ యువకులను పక్కదోవ పట్టిస్తున్నారు. కొత్తగా భవన నిర్మాణాలు జరుగుతున్న భవనాలు అడ్డాలుగా చేసి రూం మాదే, యువతి మాదే అంతా మాదే,నువ్వు వచ్చిన పని చేసుకుని పో అంటూ యువకుల జీవితాలను వ్యభిచారం కూపంలోకి లాగి భావితరాల భవిష్యత్తుతో ఆడుకుంటూ వాళ్ల జీవితాలను సర్వనాశనం చేస్తున్నారు. ఈ లోలోపల కార్యకలాపాలు జరిగేటప్పుడు అటునుంచి వచ్చే ఎవరైనా మీరు ఎవరు ఈ భవనం దగ్గర ఉన్నారంటే ఇల్లు అమ్మకానికి వచ్చింది. చూడడానికి వచ్చామని పిట్టకథలు చెప్పి జారుకుంటున్నారు. నిఘానేత్రాలను కూడా కల్లుగప్పి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలతో జేబులు నింపుకుంటూ ఏ బిడ్డా ఇది మా అడ్డా అంటూ చెలరేగిపోతున్నారు. విటులు రక్షణ శాఖకు దొర్చికినప్పుడు ఏదైనా జరగరానిది జరిగితే పిల్లల తల్లి దండ్రులు ఈ అవమానం భరించలేక పరువు పోయిందని ఏ అగాయిత్యానికి పాల్పడవాల్సి వస్తుందో తలచుకుంటేనే గుండె బరువెక్కుతుంది. లోగుట్టు వ్యభిచారం ఇంత జరుగుతున్నా నిఘా నేత్రాలు మాత్రం తెలిసి తెలియనట్టు ఉన్నారు . తెలిసిన తెలయనట్టు వ్యవహరిస్తున్నారా అనేది చిదంబర రహస్యం? ఇప్పటికైనా నిఘా నేత్రాలు ఇలాంటి అసాంఘిక శక్తులు చాపకింద నీరులా పాకకముందే అటువంటి వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలసింది గా చూసిన వారు..విన్నవారు.. చెవికొరుక్కుంటున్నారు. ఇకనైనా రక్షణ శాఖ ఇటువంటి వారిపై నిఘా ఉంచి అలాంటి అసాంఘిక వ్యక్తులను,శక్తులను కట్టడి చేస్తుందో.. లేదో.. వేచిచూడాలి మరి..?

## పిల్లలు తస్మాత్ జాగ్రత్త.. సెలవులోచ్చాయోచ్చ్..!

**- సెలవుల్లో చిలిపిచేష్టాలతో ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్న విద్యార్థులు**

**- తల్లిదండ్రులు బహుపరాక్..**

**నంద్యాల, జనవరి 12, ప్రభాతవార్తః** సెలవులు వచ్చాయోచ్చ్ అంటూ విద్యార్థులు ఆనందపడడం మంచి విశేషమే. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18వ తేది వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. ఈసెలవుల్లో గ్రామీణ ప్రాంత, పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై వుంది. ఈతలకంటూ, అడుకోవడానికి అంటూ చెరువుల చుట్టు, బావుల చుట్టు, కెసికెనాల్ చుట్టు తిరుగుతూ ప్రాణాల మీదకు కొనితెచ్చుకుంటున్న సంఘట నలు గతంలో అనేకం జరిగాయి. అధికారులు కూడ సంఘటన జరిగిన ప్పుడు అందోళన, బాధ వ్యక్తపరుస్తారే తప్పా తరువాత ఎలాంటి ప్రయత్నం చేయరు. గత వేసవిలో బండిఆత్మ కూరు మండలంలో చిన్నారులు కెసికెనాల్‌లో పడిన సంఘటనలో అప్పటికప్పుడు రీసూ ్కటీమ్‌లంటు హడావిడి చేస్తు ఖర్చులు అధికంగా చేసే బదులు ఈతకు వచ్చే విద్యార్థుల ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో ప్లెక్సిలతో బోర్డులు ఏర్పాటు చేయడం మంచిదని తల్లిదండ్రులు అభిప్రాయ పడుతున్నారు. ప్రాణాలు చాలవిలువైనవి. విద్యార్థులు ఆ విషయాలు అలోచించరు. వారు ఎంతసేపు పాఠశాలల్లో బందిఖానాలాగ ఉండడం, చదువు...చదువు..అంటూ ఉపాధ్యా యులు, పాఠశాలల యాజమాన్యం, విద్యారు ్థల తల్ల ిదండ్రులు మానసిక వత్తిడికి గురిచేస్తుండడం సహజం. సెలవులు దొరికాయని విద్యార్థులు ఆటపాటల వైపు దృష్టిమరల్చడం మాములే. అయితే పలు ప్రాంతాల్లో సెలవుల్లో విద్యార్థులు మరణించిన సంఘటనలు జరుగుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని ఆధికార యంత్రాంగం సమీప కెసికెనాల్, బావులు, చెరువులు, నీటికుంటల వద్ద ప్రమాదసూచీకల బోర్డులు ప్లెక్సిలతోల ఏర్పాటుచేసి వారి ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు. సెలవుల్లో విద్యారు ్థలను సరదగా పార్కులకు, ఎగ్జిబిషన్‌లకు, సాంస్కృతిక కార్యక్ర మాలు జరిగే స్థలాలకు విద్యార్థులను వారి తల్లిదండ్రులు, బంధువులు తీసుకెళ్లడంతో పాటు వారి అవ్వా తాతల గ్రామాలకు కూడ తీసుకెళ్లి వారిని సంతోషపరచాల్సిన అవసరం బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. అధికారులు, తల్లిదండ్రులు ప్రతే ్యక చర్యలు తీసుకొని విద్యార్థుల విలువైన ప్రాణాలు కాపాడుకుంటూ సమన్వయం తో ఉండి కాపాడాలని వారు కోరారు.



## మున్సిపల్ కాంట్రాక్టర్లకు షాక్..!

**- రూ. 7 కోట్ల బిల్లులు బదిలీ?**

**- పనుల బిల్లులు ఇకపై పే అండ్ అకౌంట్ కార్యాలయానికి మార్పు**

**నంద్యాల, జనవరి 12, ప్రభాతవార్తః** మున్సిపాలిటిలో పనిచేసే కాంట్రాక్టర్ల పరిస్థితి చూస్తే ముందు నుయ్యి, వెనుక గొయ్యి అన్నచందగా మారిపోయింది. ప్రభుత ్వం నూతన నిబంధనలు అమలుచేయాలని వచ్చిన ఉత్తర్వులతో కాంట్రాక్టర్ల గొంతులో పచ్చివెలక్కాయ పడినట్లుగా మారింది. గతంలో కాంట్రాక్టర్లు మున్సిపల్ పరిధిలో పనులు చేస్తే జనరల్ ఫండ్ ద్వారా అప్పట్లో అలస్యం అయినా మున్సిపల్ ద్వారానే చెల్లించేవారు. వారం క్రితం నుంచి మున్సిపాలిటిలో జనరల్ ఫండ్ కింద చేపట్టే పనులకు బిల్లులు రావాలంటూ పే అండ్ అకౌంటు కార్యాలయానికి పంపాల్సి ఉంటుంది. మున్సిపాలిటిలో ఇప్పటివరకు జనరల్ ఫండ్ కింద దాదాపు రూ.7 కోట్ల కింద కాంట్రాక్టర్లు పనులుచేసినట్లు తెలుపుతున్నారు. ఈనెలలో బిల్లులు వస్తాయని అశపడ్డారు. మున్సిపాలిటిల చేసిన పనులకు సరైనసమయంలో బిల్లులు రాకపోవడంతో కొంతమంది కాంట్రాక్టరు ముందుకు రాక కొన్ని పనులకు ఎన్నిసార్లు టెండర్లు పిలిచినా ఫలితం లేదన్న అరోపణలు వినిపిస్తున్నాయి.బిల్లులు మంజూరు కావాలంటే అంతో ఇంతో అధికారులకు ముట్టచెపా ్పల్సిన పరిస్థితి వస్తుందని అరోపణలు వినిపిస్తున్నాయి. నంద్యాల మున్సిపాలిటిలో గతంలో దాదాపు 40 మంది కాం ట్రాక్టర్లు ఉండేవారు. పనులు వేగంగా జరిగేవి. సకాలంలో బిల్లులు రాకపోవడంతో పలువురు కాంట్రాక్టర్లు పనులు చేయకుండా మానుకున ్నట్లు తెలుసో ్తంది. ప్రస్తుతం 10 మంది కాంట్రాక్టర్లు మాత్రమే పనులు చేస్తున్నట్లు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకుచేసిన పనులకు బిల్లులు ఎప్పుడు వస్తాయోనని ఎదురుచుస్తున్నారు. ఈసమస్యకు పరిష్కారం ఏవరుచూపుతారో అధికారులకే తెలియాలి.

## మృతి చెందిన వృద్దురాలి ఫించన్ స్వాహ..!

**ప్యాపిలి జనవరి12 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇస్తున్నాయి. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పేద ప్రజలకు ప్రతినెల సామాజిక ఫించన్లను అందిస్తున్నది. అర్హులను ఎంపిక చేసి వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు ఫించన్లను పంపిణి చేస్తున్నారు. ఫించన్ల పంపిణిని బాధ్యతగా తీసుకుని అమలు చేస్తున్నప్పటికి సిబ్బంది చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. వేలిముద్రల ఆధారంగా ఫించన్లను పంపిణి చేస్తున్న సిబ్బంది ఏకంగా మృతి చెందిన వారి ఫించన్లను అడ్డదారిలో స్వాహ చేస్తున్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాలంటర్ల ద్వార సంక్షేమ పధకాలను అందిస్తూ ప్రతి నెల ఫించన్‌ను లబ్దిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అందించే ఏర్పాట్లు చేశారు. అయితే వాలంటర్లు కూడ ఫించన్లను స్వాహ చేస్తున్న సంఘటన మండలంలోని చోటు చేసుకుంది. మండల పరిధిలోని కలచట్ల గ్రామానికి చెందిన శ్రీకంటి లక్ష్మమ్మ మృతి చెందారు. మృతి చెందిన శ్రీకంటి లక్ష్మమ్మకు వస్తున్న ఫించన్‌ను మూడు నెలలుగా గ్రామ వాలంటరీ వాలంటరీ చిరంజీవి స్వాహ చేశారు. వేలి ముద్రలు పడకుంటే కంటి స్కానింగ్ ద్వార ఫించన్ను అందించే సౌకర్యాన్ని దర్జాగా మార్చుకుని ఫించన్ సోమ్మును దండుకున్నారు. గ్రామస్తుల పిర్యాదుపై స్పందించిన సచివాలయం పంచాయితీ కార్యదర్శి విచారించడంతో పెన్షన్ స్వాహ బండారంలో వెలుగులోకి వచ్చింది. మృతురాలి ఫించన్‌ను స్వాహ చేసిన వాలంటరీ నుండి రికవరి చేసినట్లు అధికారులు తెలిపారు. మృతి చెందిన వృద్దురాలి ఫించన్‌ను స్వాహ చేయడం తప్పేనని, తమను క్షమించాలని వాలంటరీ చిరంజీవికి మండల అధికారికి లేఖ రాసి ఇవ్వడం విశేషం. అడ్డదారులలో అందిన మేరకు దండుకోవడం క్షమించాలని అడగటం విడ్డరంగా ఉందని గ్రామ ప్రజలు తెలిపారు. కలచట్ల గ్రామంలో మృతి చెందిన శ్రీకంటి లక్ష్మమ్మకు చెందిన ఫించన్‌ను మూడు నెలల పాటు వాలంటరీ చిరంజీవి కంటి స్కానింగ్ ద్వార స్వాహ చేసినట్లు నిర్ధారణ అయిందని, అతని నుండి మూడు నెలల ఫించన్ సోమ్మను రికవరి చేశామని, ఫించన్‌ను స్వాహ చేసిన వాలంటరీని విధుల నుండి తోలగిస్తామని ఎమ్పీడివో ఫజిల్ రహిమాన్ తెలిపారు. కలచట ్ల గ్రామంలో జరిగిన ఫించన్ల స్వాహతో పాటు మండలంలోని ఇతర గ్రామాలలో కూడ జరుగుతున్న ఫించన ్ల పంపిణిపై నిఘా ఉంచి స్వాహ పర్వాలు జరగకుండ చర్యలు తీసుకోవా లని ప్రజలు కోరారు.

## ప్రజా సంక్షేమానికి పెద్దపీఠ..!

**- ఐరనబండలో రూ.10లక్షలతో సిసిరోడ్లు**

**- గుమ్మరాళ్లలో రూ.5లక్షలతో డ్రైనేజీ**

**- ఐరనబండలో 18మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ**

**దేవనకొండ,జనవరి 12,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం గడప గడపకు సంక్షేమ ఫలాలు అందించి ప్రజా సంక్షేమానికి పెద్దపీఠ వేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం మండలంలోని ఐరనబండ, గుమ్మరాళ్ల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి జయరాం, వారి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు పాల్గొని సచివాలయాన్ని తనిఖీ చేసి అధికారులతో మాట్లాడారు. అనంతరం గడప గడప కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల ముంగిటకే పథకాలు అందిస్తూ సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించే దిశగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో వర్షాలు లేక పంటలు పండక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి అన్నదాతలు కృంగిపోయినప్పటికీ పట్టించుకోని పాపాన పోలేదని విమర్శించారు. వైసిపి ప్రభుత్వంలో వర్షాలు సక్రమంగా కురవడంతో పంటలు బాగా పండడంతో రైతులు ఆర్థికంగా ఎదుగుతూ రైతేరాజుగా ఉన్నారని తెలియజేశారు. ఐరనబండ గ్రామంలో రూ.10లక్షలతో సిసిరోడ్లు, గుమ్మరాళ్ల గ్రామంలో రూ.5లక్షలతో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఐరనబండ గ్రామానికి చెందిన అర్హులైన 18మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. బండకట్ట నుండి ఐరనబండ వరకు దాదాపు 3కి.మీల మేర పైపులైన్ పూర్తి చేసి తాగునీటి సమస్యను తీర్చామన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే 2024ఎన్నికల్లో మరోసారి వైసిపి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. ఐరనబండలో ముస్లింల స్మశానవాటికను



ఆన్‌లైన్‌లో ఎక్కించాలని ముస్లిం సోదరులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు,జడ్‌పిటిసి రామకృష్ణ,ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబా,తహశీల్దార్ సుదర్శనం,ఎంపిడిఓ గౌరీదేవి,సర్పంచ్ భాగ్యమ్మ,ఎంపిటిసి కురువ లక్ష్మి,ఈఓపి ఆర్‌డి సూర్యనారాయణ,ఏఓ సురేష్‌బాబు, ఏపిఎం రమేష్,ఏపిఓ కృష్ణమూర్తి,ఎస్ఐ భూపాలుడు,వైసిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నిజాల్‌రెడ్డి,ప్రేమ్‌నాథ్‌రెడ్డి, నారాయణరెడ్డి, మదన్‌మోహన్ రెడ్డి,నరసింహయ్య స్వామి,రాజన్న,ఎల్‌కె శ్రీనివాసులు, కొత్తపేట బాబు,ప్రకాష్,లక్ష్మన్న, ప్రతాప్, చంద్రన్న,నారాయణ, తిరుమలేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన టీజీ..



**కర్నూలు విద్య, జనవరి,12, ప్రభాతవార్త :** ప్రముఖ పారిశ్రామికవేత్త రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తన స్వగృహంలో గురువారం వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త పత్రిక 25 సంవత్సరాలకు పైబడి సేవలందిస్తుందన్నారు. మీడియా రంగంలో వార్త పత్రిక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఎంఎల్‌సీ పట్టభద్రుల అభ్యర్థి రాఘవేంద్ర నగరూరు, వార్త బ్రాంచ్ మేనేజర్ బసవ, వార్త స్టాఫ్ శ్రీనివాసులు, వెంకటేష్, న్యాయవాదులు లోకేష్, బీజేపీ వెల్దుర్తి మండల అధ్యక్షులు కోటి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం.. కేసు నమోదు..

**కర్నూలుక్రైమ్, జనవరి, 12, ప్రభాతవార్త ః** కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలిక పై 34సం॥యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. కర్నూలు నగరంలోని ఇందిరా గాంధీ నగర్ కు చెందిన చాకలి శ్రీనివాసులు మైనర్ బాలికకు మయ మాటలు చెప్పి నగర శివారులో గల ముగలపాడు సమీపంలో ఉన్న పోలంలో మానభంగానికి పాల్పడ్డాడు. మైనర్ బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాలూక సిఐ రామలింగయ్య కేసు నమోదు చేసి దార్యప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## వాటర్ ట్యాంక్‌లో గడ్డి మందు కలిపిన గుర్తు తెలియని వ్యక్తులు

**- ఎండిపోయిన మిరప పంట**

**- లబోదిబోమంటున్న రైతు**

**- మూడు ఎకరాల పంట పై ప్రభావం**

**- సుమారు రూ.4లక్షల వరకు నష్టం**

**బనగానపల్లె, జనవరి12, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి అనే రైతు వేసిన మిరప పంట పై గుర్తు తెలియని వ్యక్తులు దుర్బుద్ధితో పంట మొత్తం ఎండిపోయిన సంఘన చోటు చేసుకుంది. దీన్ని రైతు గ్రహించేసరికే పంట మొత్తం ఎండిపోయింది. జరిగిన సంఘటన పై రైతు రామకృష్ణారెడ్డి గురువారం మాట్లాడుతూ తాను మూడు ఎకరాల విసీ ్తర్ణంలో మిరప పంట సాగు చేశానని పంట పై తెగుళ్లను నివారించేందుకు క్రిమి సంహారక మందులు పిచికారి చేసే నిమిత్తం రెండు రోజుల క్రితం సాయంకాలం పొలం వద్ద నీటి ట్యాంక్ నిలిపి వచ్చినట్లు తెలిపారు. అయితే రాత్రి సమయంలో నీటి ట్యాంకులో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి మందు కలపడం జరిగిందని తాను ఈ విషయం గ్రహించలేక మిరప పైరు తాను తీసుకువచ్చిన పురుగు మందులు కలిపి పిచికారి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే గడ్డి మందు వల్ల మిరప పంట పూర్తిగా ఎండిపోయిందని దీని వల్ల తనకు రూ.4లక్షల వరకు నష్టం జరిగిందని ఆయన తెలిపారు. గురువారం నాటికి పంట ఎండిపోవడంతో తాను పరిస్థితిని గుర్తించగలిగినట్లు ఆయన తెలిపారు. తాను అప్పుచేసి వ్యవసాయం చేస్తున్నానని మూడు ఎకరాల పంట తీవ్రంగా నష్టపోవడం జరిగిందని ఆయన తెలిపారు. మిరప పంటకు జరిగిన నష్టాన్ని వ్యవసాయాధికారులు మరియు పోలీసులకు రైతు ఫిర్యాదు చేయడంతో వారు గురువారం పంట పొలాన్ని పరిశీలించారు. పంట సాగు నిమిత్తం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడంలేదని తమకు ఆత్మహత్యలే



శరణ్యమని రైతు తెలిపారు. ఈ సంఘటనకు ఎవరు పాల్పడ్డారో తనకు అర్థంకావడంలేదన్నారు. అయితే ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు రామకృష్ణారెడ్డి కోరుతున్నారు. దీని పై బాధిత రైతు రామకృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.రామిరెడ్డి తెలిపారు.

# ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న ఈప్రభుత్వంపై ఉమ్మడి పోరు

**- సిపిఐ అధ్వర్యంలో ఎస్టీయు భవన్‌లో టిడిపి,కాంగ్రెస్, సిపిఎం రౌండ్‌టెబుల్ సమావేశం**

నంద్యాల, జనవరి 12, ప్రభాతవార్తః ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తు నియంత్రిత్వ పోకడలను అనుసరిస్తు జిఓనం.1ని రద్దుచేయాలని డిమాండ్‌చేస్తు గురువారం పట్టణంలోని ఎస్టీయు భవన్‌లో సిపిఐ అధ్వర్యంలో టిడిపి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఎపీడబ్ల్యుజెఎస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమో క్రసీ, రైతు సంఘం, పిడిఎస్‌యు, వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐఎంఎల్, ఎస్ఎఫ్ఐ, గిరిజన



సమాఖ్య, ఐఎఫ్‌టియు అధ్వర్యంలో రౌండ్ టెబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సిపిఐ జిల్లా అధ్యక్షులు రంగనాయుడు అధ్వర్యంలో రామాంజనేయులు, బాబా ఫకృద్దిన్, టిడిపి నుంచి మణియార్ ఖలీల్, మాబు వలి, కాం గ్రెస్ నుంచి దాసరి చింతలయ్య, ప్రసాద్, సిపిఎం నుంచి ప్రసాద్, ఎఐటియుసి నుంచి సుంకయ్య, ఐయుఎం ఎల్ నుంచి మౌలాల అబ్దుల్ సలాం, ఎపీయుడబ్ల్యుజే నుంచి శ్యాంసుందర్‌లాల్, పిడిఎస్‌యు నుంచి రఫీ, వ్యవసాయ కార్మిక సంఘం నుంచి సుబ్బరాయుడు, సిపిఐఎంఎల్ నుంచి శంకర్‌తో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు. వైయస్ జగన్ తనకుతాను రాజుగా భావించి పాలన సాగిస్తున్నారని ప్రజాసమస్యలపై ఆయన ఏవరిని కలువడు, ధర్నాలు, నిరసనలు ఆయన పట్టవు అని వాపోయారు. రాజశేఖర్‌రెడ్డి పాలన చూసి జగన్‌కుఓటు వేశారు. ఇలా మొండిగావ్యవహరిస్తు జగన్ ఇంటికిపోయే రోజులు దగ్గరలో ఉనా న్నయ న్నారు. ప్రజాసంఘాలు నిరసన వ్యక్తం చేస్తు అడ్డుకునే హక్కు ఏవరిచ్చారని ప్రశ్నించారు. జగన్ ఏపీ సొంతజాగీరా చీకటి జిఓ రద్దుచేసేవరకు పోరాడుతామని పేర్కొన్నారు. సమావేశంలో రాంబాబు, మోటా రాముడు, నాగరాముడు, ధనుంజయుడు, చౌడప్ప, భాస్కర్, సంజీవ, సురేష్, ప్రసాద్, సోమన్నలతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు

**ఆదోనిటౌన్, జనవరి12, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని టీజీఎల్ కాలనీలో 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించినట్లు ఆదోని వన్‌టౌన్ సీఐ విక్రమ్‌సింహా తెలిపారు. ఈ మేరకు గురువారం సీఐ మాట్లాడుతూ ప్రతి కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా కాలనీల ప్రజలతో మాట్లాడి ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాలు జరగకుండా కట్టడి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాలనీల్లో పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ నిర్వహిస్తారని చెప్పారు.



## అద్దె పెంపు నిర్ణయ్నాన విరమించుకోవాలి

**ఆదోనిటౌన్, జనవరి12, ప్రభాతవార్త ;** తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తులకు కల్పించే వసతిగృహాల అద్దె పెంపు నిర్ణయాన్ని టీటీడీ బోర్డు విరమించుకోవాలని గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఆ పార్టీ రాష్ట్ర నాయులు ప్రకాష్‌జైన్, విట్టా రమేష్ , లోకేష్‌కుమార్, నాగరాజుగౌడ్ మాట్లాడారు. కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, వారిని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి అద్దె పెంపు నిర్ణయం సరైనది కాదన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మలేకర్‌శ్రీనివాసులు, వడ్డే శ్రీనివాసులు, నాగార్జున, శ్రీనివాస ఆచారి, శ్రీకాంత్, అంజయ్, బాలాజీ, నాగేష్ పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించి ఆదోనికి మంచిపేరు తేవాలి



**ఆదోనిటౌన్, జనవరి12, ప్రభాతవార్త ;** క్రీడల్లో నైపుణ్యత ప్రదర్శించి జాతీయస్థాయిలో ఎదిగి ఆదోనికి మంచిపేరు తేవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, వైసీపీ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ క్రీడా మైదానంలో వైసీపీ యువ నాయకుడు జయమనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదోని క్రికెట్ చాంపియన్ ట్రోఫీ జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్, వైసీపీ గౌరవాధ్యక్షులు పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ముందుగా కమిషనర్ బ్యాటింగ్ ఆడి క్రికెట్‌ను ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పట్టణంలో క్రికెట్ క్రీడాకారిణి అంజలిశర్వాణి జాతీయస్థాయి క్రికెట్‌కు ఎంపికై, ఇతర దేశాలతో క్రికెట్ ఆడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. అంజలీ శర్వాణీలాగానే ప్రతిఒక్కరు జాతీయస్థాయిలో రాణించాలని కోరారు. గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. అనంతరం క్రికెట్ ఆర్గనైజర్‌లు ఉస్మాన్, యాసిన్‌బాషా మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంటులో 48 టీంలు పాల్గొంటున్నాయని చెప్పారు.

## వివేకానంద ప్రసంగాన్ని అనుకరించిన చిన్నారులు

**బనగానపల్లె, జనవరి12, ప్రభాతవార్త:** పట్టణ శివార్లలోని శ్రీ హట్టిమునిస్వామి ఆలయం నందు స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను గురువారం విశ్వహిందూ పరిషత్ సంస్థకు చెందిన దొంతా వెంకటేశ్వర్లు మరియు సి.ఓబుళరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలో కస్బా ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి విద్యార్థిని మహిత అమెరికా దేశం చికాగో నగరంలో స్వామి వివేకానంద ప్రసంగాన్ని తెలుగు అనువాదంలో అనుకరించింది. చిన్నారి స్వామివివేకానంద ప్రసంగాన్ని తొట్టుపాటు బెరుకు లేకుండా చక్కగా మాట్లాడి అందరిని ఆకట్టుకుంది. సమావేశంలో బీజేపీ నేత దమ్మాల వెంకసుబ్బయ్య ప్రసంగించిన చిన్నారి మహితను రూ.500నగదు బహుమతితో అభినందించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు విశ్వహిందూ పరిషత్ సంస్థ వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కస్బా పాఠశాలకు చెందిన చినా న్నరి మహిత ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. చిన్నారికి తగిన సహకారం అందించిన ఉపాధ్యాయుడు జి.ఓబుళరెడ్డి మరియు కృష్ణవేణిలను అభినందించారు. ఈ సమావేశంలో దొంతా వెంకటేశ్వర్లు, జి.సుధాకర్‌రెడ్డి, దమ్మాల వెంకట సుబ్బయ్య, ఓబుళరెడ్డి తదితరులు వివేకానంద జీవిత చరిత్ర ముఖ్య ఘట్టాలను వివరించారు.



## స్వామి వివేకానంద బాటలో యువత నడవాలి

**బనగానపల్లె, జనవరి12, ప్రభాతవార్త:** భారత జాతి ఖ్యాతిని ప్రపంచ వా ్యప్తంగా ఇనుమడింపజేసిన స్వామివివేకానంద బాటలో నేటి యువత నడవాలని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకురాలు వసుంధర ఉద్భోదించారు. గురువారం స్వామివివేకానంద జయంతిని పురస్కరించుకుని కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా అధ్యాపకురాలు వసుంధర మాట్లాడుతూ స్వామివివేకానంద ఆశయ సాధన కోసం యువత ముందుకురావాలని ఆమె కోరారు. వివేకానందుడు పేర్కొన్నట్లు యువత దేశానికి వెన్నుముక అని దేశభవిష్యత్తు యువత చేతుల్లో ఉంటుందని తెలిపారు. భారతదేశం వివిధ మతాల, వివిధ తత్వాల సమ్మేళనమని తెలిపి దేశ సాంస్కృతిని ప్రపంచానికి చాటిని మహనీయుడగా వివేకానందను గుర్తు చేశారు. 1893లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో జరిగిన ప్రపంచ మహాసభలలో స్వామి వివేకానంద ప్రసంగించి భారతదేశ ఔనత్యాన్ని మరింత పెంపొందించారని కొనియాడారు. కళాశాల చరిత్ర అధ్యాపకులు మరియు ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కె.బడేసాహెబ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఉక్కునరాలు, ఇనుప కండరాలు కలిగిన యువకులు సమాజ పరిరక్షణకు, అవినీతి రహిత భారతదేశ నిర్మాణానికి పూనుకోవడానికి పిలుపునిచ్చారని వారు తెలిపారు. తన ఉపన్యాసాలలో భారతదేశ యువత దిశ, దశ నిర్దేశం చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎన్.ఉమామహేశ్వరరెడ్డి, ఏ.మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆటల పోటీలు



**గడివేముల, జనవరి12, ప్రభాతవార్త ;** మండలంలోని ఒండుట్ల గ్రామంలో గురువారంనాడు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామస్తులకు ముగ్గుల పోటీలు మరియు మ్యూజికల్ చైర్ పోటీలు, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విజేతలకు ముఖ్యఅతిథిగా హాజరైన గడివేముల ఎస ఐ బి.టి.వెంకటసుబ్బయ్య బహుమతులు ప్రదానం చేశారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆటల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సంక్రాంతి పండగ విశిష్టత, సంప్రదాయాన్ని ప్రతిఒక్కరు తెలుసుకోవాలన్నారు. అందరూ సంతోషంగా పండగను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, టీడీపీ నాయకుడు గణేష్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పక్షపాతి ఎమ్మెల్యే శిల్పా

**వెలుగోడు, జనవరి12, ప్రభాతవార్త :** వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే శిల్పాచక్రపాణి బీసీల పక్షపాతి అని బీసీ సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి బోగోలు శివశంకరనాయుడు అన్నారు. గురువారం వెలుగోడులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేపై సోషల్‌మీడియాలో వస్తున్న ఆయన అవాస్తవమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని అన్నారు.

## '14ప్యాకెట్లు అక్రమ రేషన్ పట్టివేత ..'

**కొలిమిగుండ్ల, జనవరి 12, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలోని కల్వటాల సమీపంలో అక్రమంగా తరలిస్తున్న 14ప్యాకెట్లు రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి గురువారం తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీ చేయగా ఆటోలో 14ప్యాకెట్లు రేషన్ బియ్యం తరలిస్తుండగా, బియ్యంతో పాటు ఆటోను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



## ఎరువులను ఈ పాస్ ద్వారానే విక్రయించాలి

-ఏఓ అక్బర్‌బాషా

**వెల్దుర్తి, జనవరి12, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని ఎరువులు, ఫెస్టీసైడ్స్, సీడ్స్ దుకాణాలను గురువారం మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర, దనలక్ష్మీ ఫర్టిలైజర్స్, శ్రీలక్ష్మీ దత్త వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, శ్రీలక్ష్మీనరసింహా ట్రేడర్స్ దుకాణాలోని ఎరువులు, పురుగుల మందులను ఏఓ పరిశీలించారు. తప్పనిసరిగా స్టాక్‌బోర్డులు దుకాణం ముందు ధరల పట్టికతో ఏర్పాటుచేయాలన్నారు. ప్రతి రైతుకు ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన వాటికి సంబంధించిన బిల్లును ఖచ్చితంగా ఇవ్వాలన్నారు. లైసెన్స్, అనుమతి పత్రాలను ఏఓ తనిఖీ చేశారు. అధిక ధరలకు అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవని దుకాణదారులకు ఏఓ హెచ్చరించారు.



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**ఆస్పరి, జనవరి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హలిగేర గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను స్వామి వివేకానంద సంస్థ సభ్యులు గంగాధర్ స్వామి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ నింగమ్మ, ఎంపిటిసి రహంతుల్లాలు పాల్గొని మాట్లాడారు. భారతదేశ గొప్పతనం ప్రపంచం నలుమూలల చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం 25పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, 15మందికి నూతన వస్త్రాలు, దుప్పట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయుడు, ప్రసాద్‌రెడ్డి, సంస్థ సభ్యులు, గ్రామస్తులు, యువత, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

## యువత క్రీడలవైపు దృష్టి సారించాలి-ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి

**వెల్దుర్తి, జనవరి12, ప్రభాతవార్త**

సంక్రాంతి సెలవులు వచ్చాయంటే యువత, విద్యార్థులు క్రీడలవైపు దృష్టి సారించాలని వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక బాలుర హైస్కూల్‌లో బోయ హర్షవర్ధన్‌నాయుడు జ్ఞాపకార్థం బోయవెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సూపర్8 క్రికెట్ పోటీలకు వెల్దుర్తి ఎస్సై ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎస్సైకు నిర్వాహకులు పూలమాల వేసి సాదరంగా ఆహ్వానించారు. ఎస్సై కాసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడారు. అనంతరం గెలుపొందిన విజేతలకు మొదటిబహుమతి రూ.10వేలు, రెండోబహుమతి రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైకాపా కన్వీనర్ వెంకటనాయుడు, క్రీడాకారులు చిరంజీవి, బోయరామాంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని నార్లాపురం గ్రామంలో అనిల్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు మొదటిబహుమతి రూ.10వేలు, రెండోబహుమతి రూ.5వేలు నగదును అందించారు.

## జాతీయ బిసి విద్యార్థి సంఘం 2023క్యాలెండర్ ఆవిష్కరించిన బిసి నాయకులు

**ఆదోని రూరల్, జనవరి 12, ప్రభాతవార్త :** పట్టణంలోని బిసి హాస్టల్ నందు బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ విద్యార్థి సంఘం, జాతీయ బిసి విద్యార్థి సంఘం నూతన సంవత్సర కాలమాన పట్టికను గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం జిల్లా అధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప, బిసి విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ, మాదాసి, మాదారి కురువ సంఘం గౌరవ అధ్యక్షులు మోహన్ ప్రసాద్, పెద్దకడుబూరు మాజీ ఎంపిపి రఘురాం, ఆదోని డివిజన్ బిసి సంక్షేమ సంఘం నాయకులు బసవరాజు స్వామి, నీలకంఠప్ప, శ్రీకృష్ణదేవరాయ విద్యాసంస్థల అధినేత హస్సేనప్ప, మాజీ ఎంపిపి మురళీ, పట్టణ కురువ సంఘం అధ్యక్షులు మల్లికార్జున తదితరులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హరి నవోదయ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ హరికృష్ణ, బిసి సంక్షేమ సంఘం డివిజన్ నాయకులు గోవిందు, మల్లేశ్వరరావు, కురువ యువజన సంఘం నాయకులు భాను, ప్రకాష్, పరమేష్, అనిమిరెడ్డి, నల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సమాచారం ఇవ్వకుండా పొలాలు రీ సర్వే చేస్తే కొత్త సమస్యలు

**మిడుతూరు, జనవరి12, ప్రభాతవార్త ;** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలాలు రీ సర్వే సంబంధిత రైతులకు నోటీసులు ఇచ్చి రీ సర్వే చేయాని, లేదంటే కొత్త సమస్యలు వస్తాయని జలకనూరు గుండంస్వామిరెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పొలాల సమస్యను శాశ్వత పరిష్కారానికి రీ సర్వే చేపట్టగా జలకనూరు గ్రామంలో సంబంధిత రెవెన్యూ అధికారులు రైతులకు నోటీసులు ఇవ్వడం లేదన్నారు. సమస్య పరిష్కారానికి చేపట్టిన రీ సర్వే రైతులకు సమాచారం ఇవ్వకుండా చేస్తే భవిష్యత్‌లో కొత్త సమస్యలు తలెత్తి రైతుల మధ్య ఘర్షణలు జరిగే ప్రమాదం ఉందన్నారు. జలకనూరు గ్రామంలో రైతులకు సంబంధిత వీఆర్వో నోటీసులు జారీ చేసి రీ సర్వే చేయాలన్నారు. ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దార్ రమణమ్మకు స్వామిరెడ్డి వినతి పత్రం అందజేశారు.



## 14న సంక్రాంతి ముగ్గుల పోటీలు - కాటసాని జయమ్మ

**బనగానపల్లె, జనవరి12, ప్రభాతవార్త:** తెలుగింట క్రాంతి సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బనగానపల్లె పట్టణంలోని గవర్నమెంట్ ఉన్నత పాఠశాల నందు ఈనెల 14వ తేది కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సం క్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ గురువారం తెలిపారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా సంక్రాంతి పండుగ సందర్బంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శనివారం ఉదయం 8గంటల నుండి ఒకటిన్నర గంటపాటు ముగ్గుల పోటీలు, భోగి మంటలు, వివిధ వినోద కార్యక్రమాలు మహిళలకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి డబుల్ డోర్ రిఫ్రిజిరేటర్, రెండవ బహుమతి సింగిల్‌డోర్ రిఫ్రిజిరేటర్, మూడవ బహుమతిగా ఎల్ఈడీ టీవీ, నాల్గవ బహుమతిగా వాషింగ్‌మెషిన్, ఐదవ బహుమతిగా రైస్‌కుక్కర్ అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. పోటీల్లో ఒకరు మాత్రమే పాల్గొని చుక్కల ముగ్గు వేయాలని ఆమె తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు ముగ్గుల పోటీల నిర్వాహకులుగా వ్యవహరించే వాసంతి 9440643555, విశాలాక్షి 9440634477, సుప్రజ 9492404448, రూప 9493901765, లలిత 9441776499, స్వర్ణలత 9490405410 నంబర్లను సంప్రదించాలన్నారు.

## బాధితా కుటుంబ్భాన్ని పరామర్శించిన మండల టీడీపీ నాయకులు

**మిడుతూరు, జనవరి12, ప్రభాతవార్త ;** మండలంలోని పైపాలెం గ్రామానికి చెందిన వార్డుమెంబర్ పిక్కిలి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన భార్య లక్ష్మిదేవితో పాటు కుటుంబ సభ్యులను మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి పరామర్శించారు. మృతుడు వెంకటేశ్వర్లు ప్రతిఒక్కరికీ సుపరిచితుడని, అందరితో కలిసిపోయేవాడని రమేష్‌రెడ్డి అన్నారు. వెంకటేశ్వర్లు మృతి బాధాకరమని వాపోయారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాంభూపాల్‌రెడ్డి, నాగలూటి రవి, వెంకటేశ్వర్లు పాల్గొని నివాళులు అర్పించారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**కర్నూలు జిల్లా పరిషత్, జనవరి 12, ప్రభాతవార్త :** యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానందుడు అని భారతీయ జనతా యువమోర్చ (బిజెవైఎం) జిల్లా అధ్యక్షులు తలారి సుధాకర్ అన్నారు. గురువారం స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకుని బిజెవైఎం ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని కలెక్టరేట్ నుంచి రాజ్ విహార్ సర్కిల్ వరకు 2కె రన్ నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర ్భంగా ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసమని స్వామి వివేకానంద యువతకు పిలిపు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కటిక ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు రఘునాథ్, శివనాయుడు, వంగూరు రాజు, జిల్లా కార్యదర్శి సునీత, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శరత్, బిజెవైఎం మండల అధ్యక్షులు మధుగౌడ్, దేవనకొండ మండల ప్రధాన కార్యదర్శి కిరణ్, కర్నూలు రూరల్ మండల అధ్యక్షులు బొప్పన మధు యువతీ యువకులు పాల్గొన్నారు.

## 'ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టాలి'

**కొలిమిగుండ్ల, జనవరి 12, ప్రభాతవార్త :**

కర్నూల్ అర్బన్ డెవెలప్‌మెంట్ అథారటీ(కుడా) ఆధ్వర్యంలో ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించి, పూర్తి చేయాలని ఎంపిడిఓ సుబ్బరాజు పెర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో హౌసింగ్ ఏఇ మద్దిలేటి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందితో ఇళ్ల నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు తప్పక ఇంటి నిర్మాణం చేపట్టాలని అధికారులు సమావేశంలో పెర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు, కింది స్థాయి సిబ్బంది నిర్మాణం ప్రారంభం కావడానికి చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పదోన్నతులను ప్రభుత్వం అపహాస్యం చేయడం తగదు

**- మాకు సమయం వస్తుంది : ఏపీటిఎఫ్**

**నంద్యాల హాస్పటల్, జనవరి 12, ప్రభాతవార్తః** పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం అభాసుపాలు చేస్తుందని, సబ్జెక్టు టీచర్ల కొరత తీర్చాలన్న ప్రక్రియను పక్కన పెట్టడం తగదని, మాకు సమయం వస్తుందని ఏపీటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార ్యదర్శి రామచంద్రారెడ్డి, శివయ్యలు పేర్కొన్నారు. గురువారం ఎపీటిఎఫ్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రూ.2500లు అదనపు అలవెన్స్ ఇస్తామంటూ మెమో ఇచ్చి తప్పుడు విధానాన్ని అవలంబిసు ్తన్న ఈప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. పదోన్నతుల ప్రక్రియపై ప్రభుత్వం వింతపోకడలు నిర్వహిస్తుందని కౌన్సిలింగ్ సజావుగా నిర్వహించి స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలో సర్దుబాటు లాంటి తప్పుడు విధానాలను తీ వ్రంగా వ్యతిరేకిస్తున్నామని జిలా ్లస్థాయిలో కౌన్సిలింగ్ నిర్వహించి సీనియార్టీ అధారంగా పదోన్నతులు కల్పించాలని కోరారు. ప్రాథమిక విద్యావ్యవస్థను నిర్వర్యంచేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పదోన్నతులకు విరుద్ధంగా కొత్త విధానంలో పదోన్నతులు చేపట్టడం మంచిదికాదని సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ నాగేంద్రప్రసాద్, జిల్లా సబ్‌కమిటీ సభ్యులు రాజశేఖర్, సుబ్బారెడ్డి, పుల్లయ్య, మల్లిఖార్జున, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అరాచక ప్రభుత్వంను సాగనంపండి

**క్రిష్ణగిరి, జనవరి12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ అరాచక ప్రభుత్వంను సాగనంపాలని మండల టి.డి.పి నాయకులు ఇదేం కర్మ కార్యక్రమంలో తెలియజేశారు. గురువారం మండల పరిదిలోని కోయిలకొండ గ్రామంలో రాష్ట్రానికి ఇదేంకర్మ కార్యక్రమంను ప్రజల వద్దకు వెళ్లి తెలియజేశారు. సభలు సమావేశాలకు అనుమతి లేదని ప్రజలకు సమస్యలపై స్పందించకుండా నిరసనలు తెలియజేయకుండా అం క్షలు విధించటం దారుణమన్నారు. ఇంత అరాచక పాలన కొనసాగిస్తున్న వైసీపీ పార్టికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు కార్యవర్గ సభ్యులు ఆలంకొండ నబిసాహెబ్, ప్రసాద కార్యదర్శి గురుస్వామి, టి.డి.పి లీగల్ అడ్వజర్ మాదపురం ప్రసాదు, తెలుగుయువత అధ్యక్షులు బొంతిరాళ్ల రఫీ, కోయిలకొండ టి.డి పి నాయకులు సర్పంచు లక్ష్మిఈశ్వరయ్య, మండ్ల కేశవులు, ముద్దు రంగడు, బాలరంగడు, శేఖ ర్‌గౌడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొసనాపల్లికి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి రాక

**వెల్దుర్తి, జనవరి12, ప్రభాతవార్త:** మండలంలోని చెరుకులపాడు గ్రామసచివాలయం పరిధిలోని కొసనాపల్లి గ్రామంలో ఈనెల 13న శుక్రవారం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి హాజరవుతున్నారని ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపిడిఓ సూచించారు.

## అంగన్‌వాడి పోస్టులకు ఇంటర్వ్యూలు

**పత్తికొండ, జనవరి 12, ప్రభాతవార్త :** పత్తికొండ ఐసిడిఎస్ ప్రాజెక్టులో పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకున్న మహిళలకు గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలోఆర్డీఓ మోహన్‌దాసు, సిడిపిఓ సావిత్రిదేవిలు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆయాలు 15, మినీ అంగన్‌వాడి టీచర్ 1, అంగన్‌వాడి టీచర్లు 2 మొత్తం 18పోస్టులకు 60మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వీరందరికి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయిన వారికి కాల్ లెటర్ వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బంది తదితరులున్నారు.

## యువతకు స్ఫూర్తిదాయకం స్వామి వివేకానంద

**పత్తికొండ, జనవరి 12, ప్రభాతవార్త :** యువతకు స్ఫూర్తిదాయకం స్వామి వివేకానంద అని యువ స్పందన సొసైటీ ఉపాధ్యక్షులు లక్ష్మన్న అన్నారు. స్వామి వివేకానంద 160వ జయంతి సందర్బంగా గురువారం పట్టణంలోని సాయిబాబా దేవాలయ ఆవరణలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి యువస్పందన సొసైటీ సభ్యులు పూలమాలలు వేసి కేక్‌ను కట్ చేశారు. అదేవిధంగా యువస్పందన సొసైటీ 7వ వార్షికోత్సవం సందర్బంగా కర్నూలు నెహ్రూ యువజన కేంద్ర సంగ్(ఎన్‌వైకెఎస్) సహకారంతో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువస్పందన సొసైటీ కార్యదర్శి నాగరాజు, సభ్యులు రమేష్, నరేష్, వెంకట్, రామాంజి, అమరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలు ఆనందంతో పాటు గుర్తింపునిస్తాయ్

**క్రిష్ణగిరి, జనవరి12, ప్రభాతవార్త :** క్రీడలు ఉత్సాహం, ఆనందంతో పాటు గుర్తింపు నిస్తాయని మండల యం.పి.పి కంగాటి వె ంకటరామిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో క్రికెట్ జిల్లాస్థాయి పోటీలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మనదేశంలో క్రికెట్ క్రీడకు ఎంత క్రేజ్ ఉందో అందరికి తెలుసు అన్నారు. ఒక్కసారి అంతర్జాతీయ క్రికెట్‌లో ఆట ఆడితే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వస్తుందన్నారు. మన ప్రాంతంలో ఉన్న యువకులు కూడ ఆటలో బాగా రాణించి మంచి గుర్తింపు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి యస్.ఐచంద్రశేఖర్‌రెడ్డి, సొసైటి చైర్మన్ కంభాలపాడు బ్రహ్మానందరెడ్డి, జయరామిరెడ్డి, కోడురు నారాయణ, తిరుపాలుయాదవ్, జింకల చిన్నన్న, హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ యువతకు స్ఫూర్తి స్వామివివేకానంద



**ఆదోనిలీగల్, జనవరి12, ప్రభాతవార్త ;** ప్రపంచ యువతకు స్ఫూర్తి స్వామివివేకానందేనని ఎస్టీయూ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఎస్టీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం నాయకులు నాగరాజు, నరసింహులు, వీరచంద్రయాదవ్‌లు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వివేకానంద జీవిత చరిత్రను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకన్న, రామంజి, మహాదేవప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

**- ఆర్ట్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో.....**

పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ మురళీమోహన రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి వెంకటరామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, విరుపాక్షప్ప, ఈరన్న, అధ్యాపకులు అయ్యప్ప, బాలస్వామి, యుగంధర్‌రెడ్డి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు వివేకానంద జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. యువత మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, వివేకానందుడి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

## 'ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సావాలు'

**కొలిమిగుండ్ల, జనవరి 12, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని నాయిబ్రాహ్మణ కాలనీలో త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సావాలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు జయుడు, గోపాల్, నాగేశ్వరావు, కంబగిరి, శేఖర్, చౌడయ్య తదితరుల ఆధ్వర్యంలో స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో స్వామివారి చిత్రపటాన్ని గ్రామ పుర వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణులు శివ, కిట్టు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**ఆస్పరి,జనవరి 12,ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వరప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలో నారాయణ ప్రైమ్ స్కూల్ ఆద్వర్యంలో సంక్రాంతి పండుగ,జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని కబడ్డీ,ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముందుగా ఎస్ఐ వరప్రసాద్‌ను కరస్పాండెంట్ నరేష్ ఆచారి శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ ప్రైమ్ స్కూల్ అకాడమిక్ డీన్ సతీష్ కుమార్, ఉపాధ్యాయులు అరుణ ,జోష్ణ,రేష్మ,గౌసియా,నారాయణ,రామకృష్ణ,ఎస్ఎఫ్ఐ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు హాజరు పెంచాలి : ఏపిడి మల్లేశ్వరి

**చిప్పగిరి,జనవరి 12,ప్రభాతవార్త :** గ్రామాల్లో ఉపాధి కూలీలు హాజరు పెంచాలని ఏపిడి మల్లేశ్వరి ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లకు ఆదేశించారు. గురువారం నగరడోన,నేమకల్ గ్రామాల్లో ఏపిఓ మాధవశంకర్ ఆద్వర్యంలో ఉద్యాన పంటలను ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె ఉపాధి కూలీలతో మాట్లాడారు. జాబ్‌కార్డు పొందిన ప్రతిఒక్కరు కూడా ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కూలీలను కోరారు. గ్రామాల్లో ఎక్కడ కూడా వలస అనేపదం రాకుండా పనులు కల్పించే భాద్యత మీపై ఉందని ఉపాధి హామీ సిబ్బందికి తెలిపారు. పనులు కల్పించుటలో అలసత్వం వహించిన వారిని ఉపేక్షించమన్నారు. ప్రతి కుటుంబానికి కూడా 100రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. రోజుకు రూ.257లు వేతనం అందేలా చూడాలన్నారు. రైతులకు ఉద్యాన పంటలపై అవగాహన కల్పించి పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలన్నారు. జాబ్‌కార్డులకు ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటిసి సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా త్యాగరాజుస్వామి ఆరాధన మహోత్సవం



**నందికొట్కూరు,జనవరి 12,ప్రభాతవార్త:** పట్టణంలోని త్యాగరాజుస్వామి ఆలయంలో కౌన్సిలర్ కల్లూరి కష్ణ, నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దామగట్ల స్వాములు ఆధ్వర్యంలో త్యాగరాజుస్వామి ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణి చేశారు. అనంతరం సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించి సంభరాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దరత్నం, ఏలురుశ్రీనువాసరావు, నాగరాజు, మల్లికార్జున, రమణ, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు వెంటనే ఇవ్వాలి

నందికొట్కూరు,జనవరి 12,ప్రభాతవార్త: నియోజకవర్గంలో వ్యవసాయ భూములలో కొత్త కనెక్షన్ల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని, డి.డి.లు చెల్లించి ఐదేళ్ళు అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని సి.పి.యం. నాయకులు ఆరోపించారు. గురువారం స్తానిక విధ్యుత్ ఏడిఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఏడిఏ వినతి పత్రం అందజేశారు. సంధర్భంగా జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం.నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతు కష్ణ తుంగభద్ర వాటర్ పుష్కలంగా ఉన్న నందికోట్కూరుకు సాగునీరు అందడంలేదని మండలాల్లో సాగునీరు లేక మెట్ట ప్రాంతాల్లో వర్షదారంపైన ఆధారపడి రైతులు వ్యవసాయం చేసుకొని పంటలు పండిస్తున్న రైతులు సకాలంలో వర్షాలు లేక పెట్టిన పెట్టుబడులు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇలాంటి తరుణంలో వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులు వేలాది మంది రైతులు సొంత ఖర్చులతో బోర్లు వేసుకున్నారని విధ్యుత్ కనెక్షన్ కోసం ఆఫీసు చుట్టు తిరుగుతున్న పట్టించుకునే నాధుడేలేదని, చేతులు తడిపిన వారికే కనెక్షన్లు ఇస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు స్పంధించి వెంటనే విధ్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.బాస్కర్‌రెడ్డి, పక్కీర్‌సాహెబ్, ఓబులేష్, ఆంజినేయులు, రైతులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి,శివాలయం,ఆంజనేయస్వామి దేవాలయాల్లో సహస్ర దీపోత్సవ అలంకరణ



**దేవనకొండ,జనవరి 12,ప్రభాతవార్త :** దేవనకొండలో కొలువైన శ్రీ చెన్నకేశవ స్వామి,శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయాల్లో సహస్ర 1000దీపాల దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు,భక్తాదులు గురువారం తెలిపారు. ఈ నెల 3వ సోమవారం సాయంత్రం 5గంటలకు చెన్నకేశవస్వామి,శివాలయములో కార్తీకమాసంలో వెయ్యిదీపాల ఉత్సవంలో మహిళలు,బాలబాలికలు పెద్దఎత్తున తరలివచ్చి సహస్ర దీపోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని భక్తాదులు కోరారు. శివ కేశవులకు ఏకకాలంలో దీపారాధన చేయటం వలన జీవన్ముక్తిని పొందేందుకు దేవుడు అనుగ్రహించిన గొప్ప కార్తీక మాసమన్నారు. ఈ కార్తీకమాసంలో ఎవరైతే శివకేశవులు దగ్గరగా దీపారాధన చేస్తారో వారికి ముక్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తాదులందరు పాల్గొనాలని కోరారు.

## అమరావతి ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో వివేకానంద జయంతి



**ఆదోని,జనవరి 12,ప్రభాతవార్త :** పట్టణంలోని అమరావతి ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు స్కూల్ కరస్పాండెంట్ గుడిసె రామకృష్ణ ఆద్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మాజీ ఇంచార్జ్ ఆది కృష్ణమ్మ గుడిసె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతజాతి ముద్దుబిడ్డ,కోట్లాదిమందికి స్ఫూర్తి ప్రధాన స్వామి వివేకానంద అన్నారు. స్వామి వివేకానంద జీవిత చరిత్ర యూత్ అందరికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఆయన అనుసరించిన విధానాలు ఆయన చెప్పిన నీతిమంతమైన విషయాలు ప్రతి వ్యక్తి అనుసరించదగ్గ విషయమని ఎందుకంటే ప్రపంచంలోనే మన భారతదేశ ఔనత్యాన్ని అదేవిధంగా సోదర భావంతో ఈ విధంగా కలిసి ఉంటామనేది స్పష్టంగా ప్రపంచ దృష్టికి తీసుకెళ్లిన వ్యక్తి వివేకానంద అన్నారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు సంకల్పబలంతో ఏదైనా సాధించగలరని స్వామి వివేకానంద ఎన్నో ప్రసంగాలు చేశారన్నారు. కానీ ఆయనకు అరుదైన అవకాశాన్ని ఇచ్చింది హైదరాబాద్ మహానగరం అని వివేకానంద పేరు చెప్పగానే అందరికి గుర్తొచ్చేది చికాగో సర్వమత సమ్మేళనంలో ఆయన చేసిన ప్రసంగం కానీ అంతకుముందే సికింద్రాబాద్ మెహబూబియా కళాశాల వేదికగా 1893 ఫిబ్రవరి 13న ప్రసంగమే ఆయన తొలి ప్రసంగంగా చరిత్రలో నిలిచిపోయిందన్నారు. కేవలం 39సం॥లు మాత్రమే జీవించినప్పటికీ భారత దేశ ఖ్యాతిని,మన సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ గుడిసె రాజేశ్వరి,టీచర్స్ లక్ష్మీ,కడుబూరయ్య,రాజు, శోభారాణి, స్వప్న,అనిత,వైష్ణవి,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్ హైస్కూల్‌లో వివేకానంద జయంతి

**దేవనకొండ,జనవరి 12,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలోని ఎఫ్ఆర్ హైస్కూల్ నందు స్వామి వివేకానంద జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వివేకానంద జయంతి సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశానికి విశ్రాంత ఉపాధ్యాయులు,ఉచ్చీరప్ప అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి 50మందికిపైగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఉచ్చీరప్ప మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం సందర్బంగా స్వామి వివేకానంద జయంతిని మనం జరుపుకుంటున్నామన్నారు. స్వామి వివేకానంద 1863 జనవరి 13న బెంగాల్‌లో జన్మించారన్నారు. ఈయన పూర్తి నామం నరేంద్రనాథ్ దత్త అని చెప్పారు. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడైన వివేకానంద స్వామి ఈయన ఏక సంతాగ్రహి అన్నారు. భారతదేశ చరిత్రలోనే ఒక ప్రముఖ వ్యక్తిగా కొనియాడారు. ఈ సమావేశంలో పులికొండ రామాంజనేయులు, మద్దిలేటి స్వామి,శ్రీనివాసయాదవ్,హనుమంతు,శివాజీ,భీమేష్,కౌలుట్ల,సమరత ఫౌండేషన్ వీరేష్,మల్లికార్జునరెడ్డి,రంగన్న,రంగస్వామి,బిజెపి మండల అధ్యక్షులు రవికుమార్‌లు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

:- ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాలు నాగరాజు



**ఆలూరు,జనవరి 12,ప్రభాతవార్త :** యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాలు నాగరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ఎంఆర్‌సి భవనం నందు వివేకానంద జయంతి సందర్బంగా ఉపాధ్యాయులతో కలిసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అన్నారు. యువత అనుకుంటే సాధించలేనిదంటూ ఏదీలేదని నమ్మిన ఏకైక వ్యక్తి వివేకానం స్వామి అన్నారు. ప్రతిఒక్క యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాలప్ప,గోవిందప్ప,రామకృష్ణ,నాగేంద్ర్య, రామకృష్ణారెడ్డి,తుంబళబీడు ఈరన్న,ఏఐఎస్ఎఫ్ నాయకుడు మునిస్వామి, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

**హొళగుంద,జనవరి 12,ప్రభాతవార్త :** ఈ నెల 18న జరిగే సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం హొళగుందలోని బస్టాండ్‌లో నాగప్ప కట్ట ముందు సిఐటియు జెండాను సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ప్రధాన భవనాలు నిర్మాణాలు,కార్మికులు,హమాలీ,స్వచ్ఛభారత్ కార్మికులు, పంచాయతీ కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహించడం అలాగే ఆశా, అంగన్‌వాడిల వేతనాలు మరియు భద్రత వారిపై జరుగుతున్న వేధింపు దాడులకు వ్యతిరేకంగా మండలాలలో పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో పెద్దఎత్తున కార్మికుల సమస్యలపై పోరాటాలు సాగిస్తామన్నారు. అలాగే ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీఓ 1ని రద్దు చేయాలని కోరుతూ బస్టాండ్‌లో జీఓనంబర్ 1 కాపీలను దహనం చేసి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కట్టప్ప, నాగరాజు,షణ్ముఖ,పొన్నూరు స్వామి,మహానంది,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న కర్ణాటక మాజీ మంత్రి



**మంత్రాలయం,జనవరి 12,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక మాజీ మంత్రి కెఎస్ ఈశ్వరప్పగురువారరం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట శ్రీమఠం అధికారులు ఉన్నారు.

## విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు

**తుగ్గలి,జనవరి 12,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్ రైల్వేజంక్షన్‌లోని లయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం విద్యార్థినీలకు సంక్రాంతి పండుగ పర్వదినం పురస్కరించుకుని ఆ పాఠశాల యాజమాన్యం విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దీంతో విద్యార్థినీలు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా విద్యార్థినీలు పాఠశాల ఆవరణలో అందమైన రకరకాల ముగ్గులు వేసి ముగ్గులలో వివిధ రకాల రంగులతో అలంకరించి గొబ్బెమ్మలు పెట్టి పూజలు చేశారు. అనంతరం విద్యార్థినీలు గొబ్బెమ్మల చుట్టూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. సంక్రాంతి పండుగ విశిష్టతపై విద్యార్థినీలు సాంస్కృతిక కార్యక్రమంలో ప్రదర్శించారు. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అందువల్ల విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించి సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. ముగ్గుల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినీలకు బహుమతులను పాఠశాల వ్యవస్థాపకులు ఎర్రం గోపాల్‌రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కురువ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించాలి

:- హొళగుంద మండల తెదేపా నాయకుడు గాదిలింగ



**హొళగుంద,జనవరి 12,ప్రభాతవార్త :** రానున్న 2024ఎన్నికల్లో కురువ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించాలని హొళగుంద మండల తెదేపా నాయకుడు గాదిలింగ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కోరారు. గురువారం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన కురువ సామాజిక వర్గాన్ని గుర్తించి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. రాబోవు రోజుల్లో కురువలను గుర్తించి చట్టసభలకు పంపాలని లోకేష్‌ను కోరినట్లు తెలిపారు. అందుకు స్పందించిన నారా లోకేష్ కురువ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మైపర్‌లో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**కర్నూలు విద్య, జనవరి 12, ప్రభాతవార్త:** నగర ంలోని మైపర్ ఫార్మసి కళాశాల యందు స్వామి వివేకానంద 160వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా.సిల్లా సతీష్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా డా. ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిఒక్కరు స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా విదేశాల్లో తన ఉపన్యాసం ద్వారా ఎంతో ఖ్యాతి ఉందన్నారు. పాశ్చాత్య దేశాల్లో మొదటి హిందు సన్యాసి వివేకానందుడు. ఈయన రామకృష్ణ విద్యాలయాన్ని స్థాపించి దీని ద్వారా భారతీయ యువతకు దిశా నిర్ధేశం చేశారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.కె సురేష్, ఆకడమిక్ ఢీన్ ఎం రాజకుమార్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోలార్ పి.వి.మెయింటనెన్స్ కోర్సు

**నందికొట్కూరు,జనవరి 12,ప్రభాతవార్త:** ఏ.పి.ఎన్.ఎస్.డి.సి. ద్వారా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ హబ్ కేంద్రంలో సోలార్ పి.వి. మెయింటనెన్స్ కోర్సును ఏర్పాటు చేసినట్లుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.ఆర్.సునీత తెలిపారు. ఉచితంగా భోదించే ఈ కోర్సులను పూర్తి చేసిన వారికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపుతో కూడిన శిక్షణ ధృవీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. పదవ తరగతి, ఇంటర్,ఐ.టి.ఐ.డిగ్రీ పూర్తి చేసిన 28 ఏళ్ళ లోపు యువతి,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఫోన్ నెం.9154830286కు సంప్రదించాలని తెలిపారు.

## వివేకానంద స్ఫూర్తితో వైసిపి పాలనపై పోరాటం చేయాలి

- తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్‌రెడ్డి



**మంత్రాలయం,జనవరి 12,ప్రభాతవార్త:** యువతకు ఆదర్శంగా నిలిచిన స్వామి వివేకానంద స్ఫూర్తితో వైసిపి పాలనపై యువత అలుపెరుగని పోరాటాలుచేయాలని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్‌రెడ్డి అన్నారు.గురువారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఇదేంఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వైసిపి ప్రభుత్వం యువతను అన్ని రంగాల్లో మోసం చేసిందని విమర్శించారు.ముఖ్యంగా యువతకు అధికారంలోకి వస్తే 2.30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న ప్రభుత్వం నేటివరకు ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని చెప్పారు.అంతకుముందు స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పన్నగ నాగసేన స్వామి,విజయరామిరెడ్డి,భరద్వాజ్ శెట్టి,సాయి.ఖలందర్,వట్టెప్ప నరసింహులు,రవి,సల్మాన్‌రాజు,మంజునాథ్,చిదానంద,లింగప్ప,తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధిదీపాలు.. పట్టించుకోని అధికారులు..!

**తుగ్గలి,జనవరి 12,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్లు గ్రామంలో పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుగుతున్నా విద్యుత్ అధికారుల పర్యవేక్షణ కరువై వారి నిర్లక్ష్యాన్ని విద్యుత్ వీధిదీపాలు ఎత్తిచూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతున్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధిదీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. పెండేకల్లులో వీధిదీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి పగలు,రాత్రి తేడాలేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుందని జనాలు మండిపడుతున్నారు. ప్రభుత్వం నిరంతరం విద్యుత్ అందించడానికి వేల కోట్లు వెచ్చిస్తుంటే విద్యుత్‌ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు,విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి వీధిదీపాలకు ఆన్/ఆఫ్ స్విచ్‌లు అమర్చి వృధా అవుతున్న కరెంటుకు కళ్లెం వేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

**హొళగుంద,జనవరి 12,ప్రభాతవార్త :** యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ చిన్నహ్యాట నాగరాజు అన్నారు. గురువారం జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని స్వామి వివేకానందుని జయంతిని గురువారం స్థానిక సీజనల్ హాస్టల్ నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముకలాంటి వారు అని వారు సాధించలేనిది ఏదీ లేదని నమ్మిన ఏకైక వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. ప్రతిఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు సోహెబ్, దుర్గయ్య,రాజా,విద్యార్థులు పాల్గొన్నారు.

## జీఓనంబర్ 1ని తక్షణమే రద్దు చేయాలి

**దేవనకొండ,జనవరి 12,ప్రభాతవార్త :** జీఓనంబర్ 1ని తక్షణమే రద్దు చేయాలని (ఏఐటియుసి అనుబంధ)ఏపి ప్రభుత్వ పాఠశాలల ఆయా అండ్ స్వీపర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శివ బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఏఐటియుసి రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గురువారం యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డి శివ బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 1861ఆక్ట్ ప్రకారం జీఓ 1ని ప్రవేశపెట్టి ప్రజాసంఘాలు,కార్మిక సంఘాలు,ప్రతిపక్షాలు ధర్నాలు,రాస్తారోకోలు,సభలు,సమావేశాలు పెట్టకూడదని ఆంక్షలు విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల మీద కార్మికుల హక్కుల మీద పోరాడేందుకు ప్రతి పౌరుడికి హక్కు ఉందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే జీఓ 1ని తక్షణమే రద్దు చేయాలని లేనిపక్షంలో పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం జీఓనంబర్ 1 కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా స్వీపర్స్ యూనియన్ నాయకురాలు సుంకమ్మ,లక్ష్మీదేవి,సిద్దమ్మ, చంద్రమ్మ,ఉమాతో పాటు ఏఐటియుసి మండల నాయకులు రామాంజి,రవి,భాస్కర్,రామాంజనేయులు, మదు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్కూల్ ఆయాఅండ్‌స్వీపర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష,కార్యదర్శులుగా బి లక్ష్మ,వై మహదేవమ్మ,కోశాధికారిగా మాబున్నితో పాటు 9మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## అద్దెలు చెల్లించని దుకాణాలకు తాళాలు..

**ఆలూరు,జనవరి 12,ప్రభాతవార్త :** ఆలూరు గ్రామ పంచాయతీలో ఉన్న అద్దె దుకాణాలకు అద్దెలు చెల్లించని వాటికి గురువారం తాళాలు వేసినట్లు పంచాయతీ కార్యదర్శి కృష్ణకుమార్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నందు అద్దె దుకాణాలు తీసుకుని అద్దెలు చెల్లించని వారికి పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారన్నారు. అద్దెలు చెల్లించకపోవడంతో ఆ దుకాణాలను మూసి వేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కావున సకాలంలో అద్దెలు చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

## సెలవుదినాల్లో క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి




**కర్నూలు విద్య, జనవరి 12, ప్రభాతవార్త:** సంక్రాంతి సెలవుదినాల్లో కూడ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న నారాయణ స్కూల్ గుర్తింపును రద్దుచేయాలని పిడిఎస్‌యు నాయకులు డిమాండ్ చేశారు. క్లాసుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి స్కూల్ నుంచి బైకాట్ చేయడం జరిగింది. దీన్ని ఉద్దేశించి కర్నూలు జిల్లా అధ్యక్షుడు అఖండ రమణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అధిక ఫీజులతో అధిక ఒత్తిడి గురిచేస్తు ర్యాంకుల పేరుతో రక్తాన్ని పీడిస్తునటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థి సంఘాల ఉద్యమాలు లెక్కచేయకుండా, విద్యాధికారులు స్పందించకుండా, సెలవుదినాల్లోకూడ స్కూల్ పెట్టుకున్నా విద్యాధికారులు పట్టించుకోలేని పరిస్థితి కర్నూలు నగరంలో ఉందని విమర్శించారు. తక్షణమే ఇలాంటి కార్పొరేట్ స్కూల్స్‌పై చర్యలు తీసుకొని అలాంటి స్కూల్ గుర్తింపును రద్దుచేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా హెచ్చరిస్తున్నామన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషిచేస్తాం

-జాతీయ వర్కింగ్ కమిటీ ప్రసిడెంట్



**నంద్యాల విద్య, జనవరి 12, ప్రభాతవార్త:** జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటుపడతామని వారిపై ఎలాంటి కక్షసాధింపుదోరణి చేపట్టినా చుస్తు ఊరుకోమని అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ కోలా ప్రసాద్ పేర్కొనా న్నరు. గురువారం పట్టణంలోని ఓ స్కూల్‌లో ఉపాధ్యాయులు సంక్షేమం కోసం ప్రతే ్యక కార్యక్రమాన్ని నిర వ్హించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కోలా ప్రసాద్ వ్యవహరించారు. కోలా ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే దిశగా ప్రభుత్వం వ్యవహరించాలని ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలైన డిఏ, డిఆర్, పిఆర్‌సి, ఏపీజిఎల్ఐ, పిఎఫ్, సరెండర్‌లీవ్ వంటి వాటిని వెంటనే విడుదల చేయాలనికోరారు. ఉపాధ్యాయులపై ఉక్కుపాదంగా వ్యవహారిస్తున్న కొంతమంది అధికారులు వ్యవహారిస్తున్నారని వారి పనితీరుమార్చుకోవాలని సూచించారు. ఈసందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు మేకల సబ్బన్న, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్:నాయక్, జిల్లా అసోసియేషన్ ప్రసిడెంట్‌గా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా లక్క భాస్కర్, దేవేంద్రుడు, సుంకన్న, రాజు, రాజశేఖర్, సాగర్,ప్రతాప్, చిరంజీవి, హరికృష్ణలను ఎన్నుకున్నారు. వీరిచే జాతీయ అధ్యక్షులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర భ్ంగా ప్యాప్టో జిల్లా సెక్రెటరీ జనరల్‌గా ఎన్నికైన సుబ్బన్నను ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు సన్మానించారు.

# పాదముద్ర

**ఆదోని, జనవరి 12, ప్రభాతవార్త : నిస్సహాయత కరములెత్తి..ప్రార్థిస్తున్నది..**



ప్రాణాలను అరచేత పట్టుకుని ఆర్థిక రేఖ ఆకాశాన్ని చూస్తున్నప్పుడు..అడుగు మరో అడుగును ఉరివేసినప్పుడు దిక్కులన్నీ తలుపులేసాయి సర్వం మూగబోయి నిలుచున్న ఆత్మీయులంతా అంధకారం అవతల నిలబడ్డారు..ఏమి చేయాలో ఎటువైపు నడవాలో ఎవరినడగాలో యే దారి తెలియని వీధి నాదియే దారం లేని ఆధార్ మాత్రమున్న మాతృమూర్తిని నేను..అక్కడ కనిపించింది నాకు.. కాంతి మంద్రిరం..కులమత వర్ణాలు లేవక్కడ..మత మమకారాలు కనిపించవక్కడ..పేద ధనిక భేదాలు ఉండవక్కడ..మానవత్వం ఎర్రతివాచి పరుచుకుని ఆహ్వానం పలికింది..పేగును భుజాన వేసుకుని ఉరివేసిన అడుగుల సంకెళ్ల తెంపుకుని అష్టఇక్కుల ద్వారముల తలుపులు తెరుచుకుని తరలివచ్చిన వసంతంతో నడక సాగించాను..దేవుడు నడయాడిన పాదముద్రలు కనిపించాయి ప్రాణాలను పోసిన అరచేతులు దీవెనలు అందించాయి..కన్నీరు నిండిన కంటిలో అమృతపు చినుకుల వర్షం కురిసింది. అమ్మ పేగు కొత్త చిగురులు తొడిగింది..మారుటాకుల సంరక్షణ మళ్లీ కొనసాగించింది..కొత్త పువ్వులు కనిపించాయి..కాయల జాడలను చూపిస్తూ విస్ఫోటనంలా విరుచుకుబడ్డ కష్టం చల్లబడి అల తీరాని తాకినట్టు వినోదాన్ని అందించింది..కల కాదు..ఇది నిజమే..

స్వయంప్రభ ఆదోని మండలం.

## ఉర్దూ యూనివర్సిటీ వీసీకీ పితృవియోగం

కర్నూలు, జనవరి,12, ప్రభాతవార్త : డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిట వైస్ చాన్సలర్ ప్రొఫెసర్.ఫజల్ రహామాన్‌కు పితృవియోగం కలిగింది. వైస్ ఛాన్సలర్ తండ్రి సిద్దీఖ్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ గా కర్నూలులో నిజాయితీ గల ఆఫీసర్ గా విధులు నిర్వహించి 2004లో పదవీ విరమణ పొందారు . ఆయన వయస్సు 83 సంవత్సరాలు గత మూడు రోజులుగా ఆయనవెంటిలేట ర్‌పై చికిత్స పొందారు. కాగా వీసీ తండ్రికి బాగాలేకపోయినప్పటికి కూడా 11.01-2023 (బుధవారం) ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశానికి విజయవాడలో హాజరైనారు. సిద్దీఖ్ మృతి పలువురు సంతాపం తెలిపారు. ఈ శనివారం 14-01.2023. కర్నూలు నరసింహారావు పేట లో సంస్కరణ సభ జరుగును.

## వార్త నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైకాపా నేత కాటసాని తిరుపాల్‌రెడ్డి



కాటసాని తిరుపాల్‌రెడ్డితో కలిసి వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీసీ ఇన్‌చార్జ్ ఎస్.రామదాసురెడ్డి

**బనగానపల్లె, జనవరి12, ప్రభాతవార్త:** గత 27 సంవత్సరాలుగా నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారంలో అన్ని దినపత్రికల కంటే అగ్రస్థానంలో ఉన్న తెలుగు జాతీయ దినపత్రిక వార్త 2023 నూతన క్యాలెండర్‌ను వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో వార్త పీసీ ఇన్‌చార్జ్ ఎస్.రామదాసురెడ్డి ఆధ్వర్యంలో కాటసాని తిరుపాల్‌రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కాటసాని తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు దినపత్రిక ప్రజా సమస్యలను వెలికితీస్తూ 27సంవత్సరాలుగా ప్రజాభిమానం చూరగొనిందన్నారు. ఈ కార్యక్రమంలో యాగంటిపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, చిన్నరాజుపాలెం తాండా వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ జిల్లా కార్యదర్శి హెచ్.ఈశ్వర్ నాయక్, వెంకటసుబ్బయ్య, ఆచారి, బోజ నాయక్, రమణ, వెంకట్రామిరెడ్డి, హర్షవర్దన్, మధు తదితరులు పాల్గొన్నారు.

## సినిమాకు వెళ్ళుతూ గుండెపోటుతో వ్యక్తి మృతి

**ప్యాపిలి జనవరి12(ప్రభాతవార్త):** మండల పరిధిలోని సిద్దనగుట్ట గ్రామానికి చెందిన దోరగారి చిన్న రంగస్వామి గురువారం కుటుంబ సభ్యులతో కలిసి డోన్‌లో వీరసింహారెడ్డి సినిమా చూడటానికి ఆటోలో వెళ్ళుతుండగా గుండెపోటుకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలక్రిష్ణ నటించిన వీరసింహారెడ్డి సినిమాను చూడటం కోసం ఆటోలో వెళ్ళుతున్న సమయంలో మార్గమధ్యలో గుండెపోటు రావడంతో కోలుకోలేక అక్కడిక్కడే మృతి చెందారని పేర్కొన్నారు. మృతునికి భార్య లలిత, కుమార్తెలు ప్రశాంతి, వసుంధర, ఝాన్సీలు ఉన్నారని వివరించారు. గుండెపోటుకు గురై మృతి చెందిన చిన్న రంగస్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

# రాష్ట్రంలో పారదర్శక పాలన

**నంద్యాల క్రైం, జనవరి 12, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పారదర్శక పాలన సాగుతుందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. రాష్ట ప్రభుత్వాన్ని అశేషప్రజానీకం నిండుమనసుతో ప్రభుత్వాన్ని అశీర్వదిస్తుందని ఆయన అన్నారు. గురువారం 24వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ షహనాజ్, ఇన్‌చార్జ్ రహంతుల్లా అధ్వర్యంలో ఎమ్మెల్యే గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మనిషిని చలికి ముంచేస్తున్న తరుణంలో ఎమ్మెల్యే ఉదయం 7 గంటలకే ప్రజా ఇంటింటా తిరిగారు. ప్రజలకు ఆయనకు అపూర్వస్వాగతం పలికారు. ఆత్మీయత, ఆదరణతో కూడిన పలకరింపులతో కార్యక్రమాన్ని సాగించారు. శిల్పా రాకతో వార్డులో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మూడుసంవత్సరాల ప్రభుత్వ పరిపాలనలో పెన్షన్లు, అమ్మఒడి, విద్యాదీవెన నూటికి 90శాతం హామిలను ప్రజల చెంతకు చేర్చినట్లు ఆయన స్పష్టం చేశారు. వైయస్ఆర్ ప్రభుత్వం పరిపాలన అద్భుతంగా సాగుతుందని చెప్పారు. గత ప్రభుత్వ పాలకులు ఇచ్చిన హామిలను నేరవేర్చకుండా ప్రజలను మోసం చేయడంతో పాటు అదోగతిపాలుచేశారని విమర్శించారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ది కి తెదేపా పాలకులు పనిగట్టుకొని అడ్డుపడుతూ అందవలసిన ఇళ్లపై చివరికి కోర్టుకు వెళ్లె పరిస్థితి తెచ్చారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 175కు 175 సీట్లతో విజయం సాధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర మ్‌న్ మాబున్నిసా, కమిషనరు రవిచంద్రారెడ్డి, వైస్‌చైర్మన్లు పాంషావలి, గంగిశెట్టి శ్రీదర్, అడ్వకెట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమబోచర్‌లోని పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే

# అధికారులపై ఓ రేంజ్‌లో దుష్ప్రచారం



మాట్లాడుతున్న సర్పంచ్, మాజీ ఎంపిటిసిలు తదితర నేతలు

**డోన్, జనవరి 12, ప్రభాతవార్త :** ఇటీవలి కాలంలో అధికారులను టార్గెట్‌గా చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నవారు ఎక్కువైపోయారు. ఒక అధికారి తనకు ఏదైనా పనిచేయడంలో స్పందించడం లేదంటే వెంటనే పేర్లను ప్రస్తావించకుండా వారిపై లేనిపోని ఆరోపణలను చేసి అబాసుపాలు చేయడానికి ఒక సులువైన సాదనంగా సోషియల్ మీడియాను వేదికగా ఎంచుకుంటున్నారు. వృత్తిపరంగానేకాకుండా వ్యక్తిగతంగానూ కించపరుస్తూ అధికారులను బ్లాక్‌మెయిలింగ్‌చేసే స్థాయికి వెలుతుండటం జరుగుతోంది. ఇదే కోవలోనే ఇటీవల డోన్ రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ సురేష్‌పై ముడుపులు ముట్టచెప్పే అడ్డాగా అభివర్ణిస్తూ సామాజిక మాద్యమాల్లో విస్తృతమైన ప్రచారాన్ని పనిగట్టుకుని చేసారు. ఇందులో కొన్ని ఉదాహరణలుకూడా పేర్కొంటూ వారినుంచి ముడుపులు అందాయని డోన్ మండలంలోని గుమ్మకొండ, చిన్నమల్కాపురం, మల్యాల, కమలాపురం, కొత్తకోట తదితర గ్రామాలకు చెందినవారితోపాటు పలువురి చిన్నమల్కాపురం మైనింగ్‌దారులనుంచి కేసులపేరుతోనూ, పంచాయితీలపేరుతో ముడుపులు లాగినట్లు ఆరోపణలు చేయడంతో వీటన్నింటిని ఖండిస్తూ ఆయా ప్రాంతాలకు చెందిన వివిద వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు గురువారం పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటుచేసి దుష్ప్రచారాన్ని తీవ్రస్థాయిలో ఖండించారు. కొత్తకోట గొర్రెల సొసైటీ ఛైర్మన్ శ్రీనివాసులు, మల్యాల సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, గుమ్మకొండ మాజీ ఎంపిటిసి హనుమన్న, కమలాపురం మాజీ సర్పంచ్ బొబ్బల సుబ్బమ్మ, వైకాపా సీనియర్ నాయకులు గుమ్మకొండ సుధాకర్‌రెడ్డి, బొబ్బల శివరామిరెడ్డి, మల్లాపురం బద్దల అశోక్ తదితరులు మాట్లాడారు. ఎస్ఐ సురేష్ నిష్పక్షపాతంగా విదులను నిర్వహిస్తున్నారని రాజకీయపార్టీలకు అతీతంగా శాంతి భద్రతలను కాపాడటంలో నిక్కచ్చిగా వ్యవహరించే అధికారిగా ముద్రపడినట్లు వారు పేర్కొన్నారు. పలు సంఘటనలు, కేసుల వ్యవహారాల్లో అధికారపార్టీ నాయకుల జోక్యాన్నికూడా ఎస్ఐ మొఖం మీదనే ఇలా చేయడం కుదరదంటూ చెప్పి పంపించేవారని ఇటువంటి ఘటనలే ప్రతిపక్షపార్టీ నేతలకు జరినిప్పుడు ఉద్దేశ్యపూర్వకంగా తమను పనిగట్టుకుని అవమానించారనే ఉద్దేశ్యంతో ఎస్ఐ ముడుపులకు కక్కుర్తిపడుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారని ఇది నిజాయితీగా పనిచేసే అధికారుల స్పీడుకు బ్రేకులు వేసినట్లు అవుతుందన్నారు. గుమ్మకొండ తదితర గ్రామాల్లో అనేక పంచాయితీల్లోనూ ఎటువంటి లోపాయికారి ఒప్పందం లేకుండానే ఎస్ఐ అనేకపర్యాయాలు న్యాయం చేసారని ఇది మండలంలోని ప్రజలందరికీ తెలుసన్నారు. రూరల్‌ఎస్ఐ వ్యవహరిస్తున్న తీరుతో పల్లెల్లో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని అది కేవలం ఎస్ఐ చొరవతోనే అన్నారు. ఎక్కడ ఎలాంటి అవినీతికి తావులేని అడ్మినిస్ట్రేషన్‌ను రూరల్ ఎస్ఐ చేస్తున్నారని అన్నారు. ఇటువంటి దుష్టచారాన్ని ఎవరూకూడా సహించరని నక్కచ్చిగా పనిచేసే అధికారిగా ముద్రపడ్డ రూరల్‌ఎస్‌గా ఈవిదంగా తప్పుడు ప్రచారం చేయడం మంచిదికాదని వారు సూచించారు. సమావేశంలో మైనింగ్ ఓనర్ చిన్నమల్కాపురం క్రిష్ణారెడ్డి, బద్దల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**కొసమెరుపు:** ఇదిలావుండగా విదినిర్వహణలో రూరల్ ఎస్ఐ వ్యవహారశైలి ఇటీవలి కాలంలో వివాదస్పదంగా అవుతున్న విషయాన్ని పలువురు అంగీకరిస్తున్నారు. గతంలో జలదుర్గంలోకూడా ఎస్ఐగా పనిచేసారని అక్కడ చేపట్టిన విదినిర్వహణను అందరూ కూడా ప్రశంశించారని అయితే ఇప్పట్లో వ్యవహరిస్తున్న తీరుకు మాత్రం పూర్తి వ్యతిరేకంగా ఉన్నాడన్న విషయాన్ని పలువురు గుర్తుచేస్తున్నారు. ఎస్ఐ హోదామాత్రం మారలేదని అయితే స్టేషన్ మాత్రమే మారారని మరి వైఖరిలో ఎందుకు మార్పువచ్చిందన్న దానికి కేవలం రాజకీయంగా ఒక ఉన్నతమైన స్థానంలోవున్న వారితో పరిచయం ఏర్పడిన కారణంగానే తను ఎస్ఐ అన్నది మరిచిపోయి కొన్నివిషయాల్లో వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలను సైతం కొంతమంది చేస్తుండటం కొసమెరుపు. అవినీతి, లంచగొండితనం అన్నపదాలను పక్కనబెడితే విదినిర్వహణలో వ్యవహారశైలిని మార్చుకోవాలన్న దానిపై మాత్రం బాహాటంగానే అన్నివర్గాలకు చెందిన వారు సూచిస్తుండటం ఆలోచించాల్సిన విషయం.

## కియోస్కో మిషన్‌లో యూట్యూబ్ వీడియోలు



**తుగ్గలి, జనవరి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొందిమడుగుల రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన కియోస్కో మిషన్ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు బుకింగ్ చేసుకునేందుకు, పంటల కనీస మద్దతు ధర తెలుసుకునేందుకు ఉపయోగించాల్సిన కియోస్కో మిషన్‌ను అక్కడ ఆర్‌బికెలో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగి, పలువురు వాలంటరీలు, సచివాలయ ఉద్యోగులు యూట్యూబ్‌లో వీడియోలను చూస్తూ కియోస్కో మిషన్‌ను ఉపయోగిస్తున్నారని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. కియోస్కో మిషన్‌లో యూట్యూబ్ సినిమా చిత్రాల వీడియోలు, మరి ఇతర వీడియోలను చూడడంతో అక్కడున్న వారు అదేంటని ప్రశ్నిస్తే వాలంటరీ వీడియోలను చూశాడని, మిషన్ స్ట్రక్ అయిందని సంబంధిత శాఖ సిబ్బంది సమాధానమిచ్చారు. కొందరైతే సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించకుండ ఇష్టారీతిగా విధులకు హాజరవుతున్నారని అదేంటని ప్రశ్నిస్తే ఫీల్డ్‌కి వెళ్లామని ఆయా శాఖల ఉద్యోగులు సమాధానాన్ని దాటి వేస్తున్నారని వాపోతున్నారు. మరికొందరు ఉద్యోగులైతే ఉదయం సమయానికి రాక సాయంత్రం వారికి ఇష్టం వచ్చిన సమయానికి వివిధ కారణాలతో కార్యాలయానికి ఎగనామం పెట్టి వెళ్లిపోవడం జరుగుతుందని అక్కడున్న వారు వాపోతున్నారు. కనీసం ఆర్‌బికెకు, సచివాలయానికి రైతులు పలు సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వాళ్లను ఏమాత్రం పట్టించుకోకుండా తమ మొబైల్ ఫోన్‌లలో బిజీబిజీగా మునిగిపోతున్నారని అంటున్నారు. దీనంతటికి అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఉద్యోగులు వారి ఆటలను కొనసాగిస్తున్నారన్నారు. అక్కడ పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది, ఆర్‌బికె సిబ్బందిని అదే సచివాలయంలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి అన్ని పనులలో కీలకపాత్ర పోషిస్తూ తోటి ఉద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల, జిల్లా స్థాయి అధికారులు దృష్టి సారించి తప్పుదోవ పట్టిస్తున్న ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరారు.

## రైతు సంఘ నాయకుడు ఆకస్మిక మృతి

### - నివాళ్లు అర్పించిన

### ఎమ్మెల్యే శిల్పా, భూమా, మల్కిరెడ్డి, బొజ్జా



నంద్యాల, జనవరి 12, ప్రభాతవార్త: రైతుల సంక్షేమం కోసం పాటుపడుతూ అనేక కార్యక్రమాలు చేసి గిట్టుబాటు ధర కోసం నిరాహారదీక్షలు చేపట్టిన రైతు నాయకుడు, రైతు శ్రేయోబిలాషి, చాబోలు గ్రామ నివాసి బంగార్‌రెడ్డి గురువారం గుండెపోటుతో అకస్మికంగా మరణించారు. వీరిమరణం రైతు సమాజానికి తీరనిలోటని వక్తలు పేర్కొన్నారు. బంగారురెడ్డి మృతదేహాన్ని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ కేంద్ర పాలకమండలి సభ్యుడు మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డితో పాటు పలువురు టిడిపి, వైసీపీ, కాంగ్రెస్ నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళ్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం తెలియజేస్తు వారి ఆత్మకు శాంతికలగాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈసందర్భంగా వారుమాట్లడుతూ రైతు సమస్యలను వాటి పరిష్కారానికి సూచనలు నిర్మోహమాటంగా వ్యక్తపరుస్తు జిల్లాలో రైతుల సంక్షేమం కోసం సంవత్సరాల పాటు కుటుంబాన్ని కూడ వదలి వారి శ్రేయస్యేయంగా రాత్రిపగలు కష్టపడ్డారని వారి మరణం రైతుకు తీరని నష్టం, ఆవేదన కలిగించిదని పేర్కొన్నారు.

## ఘనంగా సుధర్మేంద్ర తీర్థుల ఆరాధన వేడుకలు



**మంత్రాలయం, జనవరి 12, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో పూర్వపు పీఠాధిపతులైన శ్రీ సుధర్మేంద్ర తీర్థుల ఆరాధన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లోభాగంగా శ్రీ సుధర్మేంద్ర తీర్థుల బృందావనాన్ని వివిధ రకాల రంగుల పూలతో అలంకరించారు. పీఠాధిపతి సుధర్మేంద్ర తీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ హారతి ఇచ్చి అభిషేకాలు చేశారు. తరలి వచ్చిన భక్తులను పీఠాధిపతి ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

### పీహెచ్‌సీ నుండి సీహెచ్‌సీ

## హోదా పొందిన అందని సేవలు

### - నేటికి పీహెచ్‌సీ సేవలకే పరిమితం

### - 31మంది సిబ్బందికిగాను 23 మంది నియామకం

### - పీహెచ్‌సీ బడ్జెట్‌కే పరిమితం



**బేతంచెర్ల, జనవరి12, ప్రభాతవార్త:** పారిశ్రామిక కేంద్రమైన బేతంచెర్ల నగర పంచాయతీ నందు శేషారెడ్డి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను 2021 జూలై 7వ తేదిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)గా హోదా పెంచుతూ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అయితే నేటికి 18నెలలు అయిన సీహెచ్‌సీకి కేటాయించాల్సిన 31మంది సిబ్బందికిగాను 23మందినే కేటాయించడం జరిగింది. ప్రాథమిక వైద్యశాలలో అందే సేవలకే పరిమితమైంది. బడ్జెట్ సైతం ప్రాథమిక వైద్యశాలకు అందించే బడ్జెట్‌నే కేటాయిస్తున్నారని వైద్యాధికారులు తెలుపుతున్నారు. దీంతో మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సీహెచ్‌సీ స్థాయిలో స్త్రీ వ్యాధి నిపుణులు ఒకరు, మత్తు వైద్యులు ఒకరు, సాధారణ వైద్యులు ఒకరు, సాధారణ శస్త్ర చికిత్స నిపుణులు ఒకరు, చిన్న పిల్లల వైద్యులు ఒకరు, ఇద్దరు సాధారణ వైద్యులు ఉండాలి. వీరితోపాటు ఓ దంతవైద్యుడు, ఒక హెడ్ నర్సు, ఆరు మంది స్టాఫ్ నర్సులు ఉండాలి. ఇందులో సాధారణ వైద్యుడు, సాధారణ శస్త్ర చికిత్స నిపుణులను నియమించలేదు మిగిలినవారు ఉన్నారు. వీరితోపాటు రేడియోగ్రాఫర్ ఒకరు, ఫార్మసిస్ట్ గ్రేడ్-1 ఒకరు, థియేటర్ అసిస్టెంట్ ఒకరు, ల్యాబ్ టెక్నిషియన్లు ఇద్దరు, పోస్టుమార్టం అసిస్టెంట్ ఒకరు, జూనియర్ అసిస్టెంట్ లేదా డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ఇద్దరు, జనరల్ డ్యూటీ అటెండెన్స్ ఆరు మంది కేటాయించాల్సి ఉంది. వీరిలో రేడియోగ్రాఫర్, ఫార్మసిస్ట్ గ్రేడ్-1, పోస్టుమార్టం అసిస్టెంట్, డేటా ఎంట్రీ అసిస్టెంట్లు ఇద్దరు, జనరల్ డ్యూటీ అటెండెన్స్ ఇద్దరిని నియమించాల్సి ఉంది. మొత్తంగా 31మందికిగాను 23మంది సిబ్బందిని నియమించడం జరిగింది. అయితే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నియమాల ప్రకారం 24గంటలు వైద్యులు వైద్యశాలలో ఒకరైనా ఉండి చికిత్స నిమిత్తం వచ్చిన వారికి సేవలు అందించాల్సి ఉంది. అయితే ప్రాథమిక వైద్యశాలలో వైద్యులు ఉదయం 9గంటలకు వచ్చి సాయంకాలం 4గంటలకు వెళ్లిపోవడం అత్యవసరమైన సమయాలలో మాత్రమే కాల్ చేస్తే బాధితులకు సేవలు అందించడం జరుగుతుండేది. అదే విధానమే సీహెచ్‌సీలో కూడా కొనసాగుతుండడంతో కార్మికులు, కర్షకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సాయంకాలం 4గంటలు దాటిందంటే ప్రమాదాలకు గురైన బాధితులు, తీవ్ర అస్వస్థతకు లోనైనవారు వైద్యశాలకు వస్తే నర్సులు అందించే అరకొర వైద్యంతోనే సరిపుచ్చుకోవాల్సి వస్తుంది. దీనికి తోడు కాల్ డ్యూటీలో ఉండే వైద్యులు ఫోన్లలో సంప్రదించి మెరుగైన వైద్యం కోసం చిన్న, చిన్న ఆరోగ్య సమస్యలకు కూడా కర్నూలుకు సిఫార్సు చేయడం ఆదేశిస్తుండడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని కొన్ని సార్లు మార్గమధ్యంలోనే ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితులు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సీహెచ్‌సీ సేవలను అందించేలాగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీని పై వైద్యాధికారిణి వి.సాగరికను వివరణ కోరగా ఉన్నతాధికారుల ఉత్తర్వుల ప్రకారమే విధులు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. సిబ్బంది తగినంతగా లేరని రాత్రి వేళల్లో విధులు నిర్వహించే వారికి పగలు సెలవు ఇవ్వాల్సి ఉంటుందని అయితే ఉన్నతాధికారులు కాల్ డ్యూటీలోనే ఉండి సేవలు అందించాలని ఆదేశిస్తున్నారని ఆమె తెలిపారు. మందుల కొరత, ఇతర వైద్యానికి అవసరమైన పరికరాలు బయటి మెడికల్ షాప్‌లకు రాసిస్తున్నారని ప్రశ్నించగా తమకు ఇప్పటి వరకు పీహెచ్‌సీకి కేటాయించిన బడ్జెట్‌నే కేటాయించడం వల్ల వైద్యశాలకు వచ్చేవారికి తగినంత వైద్య పరికరాలు కొనేందుకు సరిపడడంలేదని ఆమె అన్నారు. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ, దంతవైద్య, చిన్న పిల్లల వైద్యులు, సాధారణ వైద్యం అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉన్నారన్నారు. ఉన్నతాధికారులు ఆదేశిస్తే సీహెచ్‌సీ సేవలు అందించడానికి తాము సిద్దంగా ఉన్నామని ఆమె అన్నారు.

## భూముల రీసర్వేకు రైతులు సహాకరించండి : తహశీల్దార్ రాజేశ్వరి

**--పుల్లగుమ్మి సచివాలయం ఆకస్మిక తనిఖీ..**



**వెల్దుర్తి, జనవరి12, ప్రభాతవార్త :** వ్యవసాయ భూముల రీసర్వేకు రైతులు సహాకరించాలని మండల తహశీల్దార్ రాజేశ్వరి అన్నారు. మండలంలోని పుల్లగుమ్మి గ్రామ సచివాలయాన్ని గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయం సిబ్బంది హాజరును, రికార్డులను తహశీల్దార్ పరిశీలించారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలని సచివాలయం ఉద్యోగులకు సూచించారు. వ్యవసాయభూములకు సంబంధించి ఏ చిన్న సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, విఆర్వో యల్లక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే తొగరు ఆర్థర్



**మిడుతూరు, డిశంబర్12, ప్రభాతవార్త ;** మండలంలోని పైపాలెం గ్రామానికి చెందిన ఐదవ వార్డుమెంబర్ పిక్కిలి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుని కుటుంబానికి నియోజకవర్గ ఎమ్మెల్యే తొగరు ఆర్థర్ రూ.5 వేలు నగదు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఇనాయతుల్లా చేతులమీదుగా మృతుని భార్య లక్ష్మిదేవికి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, వెంకటయ్య, కాంతులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాలను నిష్పక్షపాతముగా వ్రాస్తున్నర వార్త దినపత్రిక



**కోవెలకుంట్ల, జనవరి 12, ప్రభాతవార్త :** నేటి సమాజములో జరుగుతున్న విషయాలను ఎప్పటికప్పుడు నిజాలను నిస్పక్షపాతము వార్త ప్రచురిస్తుందని తెలుగు దేశం సీనియర్ నాయకులు మాజీ మారెక్కట్ యాడు చైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి అన్నదాత గ్రూపుఅదినేత, మరళీకృష్ణ, నంద్యాల మున్సుపల్‌హైస్కూలు పిజికల్ సైన్సు ఉపాద్యాయుడు పెద్దకొప్పెర్ల గ్రామానికి చెందిన దాదువరప్రసాదరెడ్డిలు అన్నారు. గురువారము సాయంత్రము నంద్యాల జిల్లా 2023 నూతన సంవత్సన క్యాలెండరు నాగేశ్వరరెడ్డి, వరప్రసాదరెడ్డి మురళీకృష్ణలు అవిస్కరించారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ ప్రస్తుతము ఉన్న రాజకీయలకు అతీతము ఎవరికి కొమ్ము కాయకుండా పార్టిలకు అతీతము నిజాలను నిస్పక్షపాతము వార్తలు ప్రచురిస్తున్న వార్తను వారు అబినందించారు.

## బ్యాంకు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కర్నూలు, జనవరి, 12, ప్రభాతవార్త :** ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసిమేషన్, విజయవాడ యూనిటీ ఆధ్వర్యం లో ఈ స్థానిక సుశీల నేత్రాలయ హాస్పిటల్ సౌజన్యంతో నేషనల్ యూత్ డే సందర్భంగా భూపాల్ కాంప్లెక్స్ లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆవరణంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, సుశీల నేత్రాలయ హాస్పిటల్ నుంచి డాక్టర్.రాఘవ ప్రీతమ్ స్వయంగా పాల్గొని, రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి తగ్గిన సలహ సూచనలు అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కామ్రేడ్.శ్రీనివాసులు స్థానిక పంజాబ్ నేషనల్ బ్యాంకు కర్నూల్ బ్రాంచి అధికారులు హనుమ నాయక్, బాగరాజు, తదితరులు పాల్గోన్నారు.

## టిడిపి చైర్మన్‌గా దేరంగుల ఉదయ్‌కిరణ్..

**:- సంక్రాంతి తర్వాత, చైర్మన్ నామినేటెడ్ భాధ్యతలు..?**

**:- బిసిలకు ముఖ్యమంత్రి పెద్దపీట:- ముఖ్యమంత్రి నిర్ణయం బిసిలలో హర్షం..**



**చిప్పగిరి, జనవరి 12, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా త్వరలో దేరంగుల ఉదయ్‌కిరణ్ నియమితుడవుతున్నట్లు బిసి నేతలలోనూ, వైసిపి పార్టీలో ఊహాగానాలు వస్తున్నాయి. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు పెద్దపీఠ వేసే కార్యక్రమంలో భాగంగా 2009లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంతో ధీటుగా ముఖ్యమంత్రి జగన్‌కు సానుకూలంగా పార్టీ అధికారంలోకి రావడం కోసం కష్టపడిన బిసి నేతను మర్చిపోయారని బిసి నాయకుల్లో అక్కడక్కడ విమర్శలు వస్తున్న నేపథ్యంలో తాజాగా టిడిడి చైర్మన్ భాద్యతలు దేరంగుల ఉదయ్‌కిరణ్‌కు దక్కుతాయనే విషయం బహిరంగమైంది. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు గెలవడానికి దేరంగుల ఉదయ్‌కిరణ్ ప్రతిపక్ష పార్టీని బలంగా ఎదుర్కొని పార్టీ విజయానికి ముఖ్యమంత్రి జగన్ వెంట అడుగులు వేసి బిసిల అభివృద్ధికి కృషి చేసిన దేరంగుల ఉదయ్‌కిరణ్ త్వరలో టిటిడి చైర్మన్ భాద్యతలు చేపడితే అంతకంటే కావాల్సిందేమని బిసి నాయకులు, నేతలు ముఖ్యమంత్రి జగన్ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.